జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్...
రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 134 | హైదరాబాద్, జులై 28 శుక్రవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## భారీ వర్షాలకు... ఉత్తర తెలంగాణ

# అతలాకుతలం

- వామ్మో తెగిపోతుందేమో..!
- వణుకు పుట్టిస్తోన్న కడెం ప్రాజెక్టు
- ఎట్టకేలకు 16 గేట్ల తెరిచిన అధికారులు.
- శ్రీరాం సాగర్ ప్రాజెక్టు 26 గేట్లు ఎత్తివేత
- మొరాయిస్తున్న మరో రెండు గేట్లు
- వరద అంచనా వేయడంలో విఫలమైన అధికారులు
- పాజెక్టు నిర్వాహణ పై స్థానిక ప్రజల అసంతృప్తి
- పరిస్థితి ని స్వయం గా పరిశీలించిన మంత్రి, ఎమ్మెల్యే , కలెక్టర్








మంచిర్యాల బ్యూరో, ( కడెం) జూలై 27, ప్రజాపాలన:నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్ట్ లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలకు మరోసారి వణుకు పుట్టిస్తోంది. భారీగా వస్తున్న వరదలతో ప్రాజెక్టు గేట్లు ఎత్తి పోయడంతో ఒక స్థాయిలో కడెం ప్రాజెక్టు తెగిపోతుందేమో అనే భయాందోళనలు రేకెత్తించింది. ఇదీ లా ఉండగా పొద్దంతా మొరాయిస్తున్న రెండు గేట్లు ఓపెన్ కావడం తో గురువారం సాయంత్రం 16 గేట్ల తెరిచారు. ఇంకా రెండు గేట్లు మొరాయిస్తున్నాయి. ఐతే వరద అంచనా వేయడంలో ఇరిగేషన్ అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

## మోరంచపల్లిలో అందరూ సేఫ్.. హెలికాప్టర్లతో రెస్క్యూ

### తెలంగాణలో దంచికొడుతున్న వానలు
### పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ
### పొంగుతున్న వాగులు వంకలు.. జనం ఇక్కట్లు

తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం రాత్రి ఉత్తర, తూర్పు తెలంగాణల్లో భారీ వర్షం కురిసింది. హైదరాబాద్ నగరంలో రాత్రి నుంచి వర్షం కురుస్తోంది. వరంగల్, ములుగు, కరీంనగర్, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాల కారణంగా వరదలు పోటెత్తుతున్నాయి. ములుగు జిల్లా వెంకటాపురం మండలం లక్ష్మీదేవిపేటలో గత 24 గంటల్లో 649.8 మి.మీ. వర్షం కురిసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాలలో గత 24 గంటల్లో 616.5 మి.మీ. వర్షపాతం నమోదైంది. అదే జిల్లా రేగొండలో 459.8 మి.మీ. వర్షం కురవగా.. చెల్పూరులో 457 మి.మీ. వర్షం కురిసింది. ఏడాదిలో కురవాల్సిన వర్షం మొత్తం ఒక్క రోజే కురవడంతో.. వరదలు పోటెత్తాయి. (మిగతా 5లో..)

# 'ఆరుగురు కొట్టుకుపోయిన్రు..

## దయచేసి హెలికాప్టర్ ఇవ్వండి'.. కన్నీరు పెట్టుకున్న సీతక్క

### మలుగు జిల్లా వరదప్రభావిత ప్రాంతాల్లో సీతక్క పర్యటన
### కొండాయి గ్రామంలో వరదల్లో చిక్కుకున్న గ్రామస్థులు



ములుగు: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో తెలంగాణ అతలాకుతలమవుతోంది. వరదలు పోటెత్తడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాగులు, వంకలు పొంగిపొర్లుతుండటంతో వరదల్లో పలువురు గల్లంతయ్యారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం కొండాయి గ్రామంలో సుమారు వంద మంది వరదల్లో చిక్కుకున్నారు. ఆరుగురు గల్లైంతనట్లు తెలిసింది. ఈ మేరకు మలుగ్ను ఎమ్మెల్యే సీతక్క వారిని రక్షించేందుకు హెలికాప్టర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. కొండాయి గ్రామమంతా నీట మునిగిందని.. కొందరు గ్రామ పంచాయితీ భవనం ఎక్కి సహాయం కోసం ఎదురు చూస్తున్నారని వారిని కాపాడాలని సీతక్క మీడియా ఎదుట కన్నీరు పెట్టుకున్నారు."మాకో హెలికాప్టర్ ఇవ్వండని చెబుతూనే ఉన్నాం. ఇప్పటి వరకు ఎంత మంది ఉన్నరో.. ఎంతమంది పోయారో తెలియదు. (మిగతా 5లో..)

## వర్షాలను కూడా రాజకీయం చేయడం సరికాదు..

### చేతనైతే సహాయక చర్యల్లో పాల్గొనండి: మంత్రి కేటీఆర్



హైదరాబాద్: హైదరాబాద్‌లో వారం రోజులుగా ఎడతెరపిలేకుండా వానలు కురుస్తున్నాయని, దీంతో హుస్సేన్ సాగర్‌కు భారీగా వరద వచ్చి చేరుతున్నదని మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలోని అన్ని పట్టణాల్లో ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి హైదరాబాద్‌లోని (మిగతా 5లో..)

## ఆఫ్రికా దేశంలో మిలటరీ తిరుగుబాటు..

### దేశాధ్యక్షుడినే బంధించిన సైన్యం




నియామే: పశ్చిమ ఆఫ్రికా దేశమైన నైజర్‌లో సైన్యం తిరుగుబాటును ప్రకటించింది. దేశాధ్యక్షుడికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేపడుతున్నట్లు జాతీయ ఛానల్‌లో సైన్యం వెల్లడించింది. దేశ రాజ్యాంగాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. అన్ని జాతీయ సంస్థలను, సరిహద్దుల్ని మూసివేస్తున్నట్లు సైనికులు తెలిపారు. దేశాధ్యక్షుడు మొహమ్మద్ బజౌమ్ తమ ఆధీనంలో ఉన్నట్లు సైనికులు వెల్లడించారు.ప్రెసిడెన్షియల్ గార్డ్స్‌కు చెందిన దళాలు అధ్యక్ష భవనాన్ని సీజ్ చేశారు. రాజధాని నియామేలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. అధ్యక్షుడు బజౌమ్‌తో జరిగిన చర్చలు విఫలం అయ్యాయని, అందుకే ఆయన్ను రిలీజ్ చేయడం లేదని సైనికులు తెలిపారు. అధ్యక్షుడు బజౌమ్ అరెస్టను అమెరికా, ఐక్యరాజ్యసమితి ఖండించాయి.పశ్చిమ ఆఫ్రికాలో ఇస్లామిక్ ఉగ్రవాదాన్ని అణిచివేయడంలో బజౌమ్ కీలక పాత్ర పోషించారు. పశ్చిమ దేశాలకు ఆయన మంచి సపోర్టు ఇచ్చారు. ఇటీవల నైజర్ పొరగు దేశాలైన మాలి, బుర్కినా ఫాసోలో కూడా సైనిక తిరుగుబాట్లు చోటుచేసుకున్నాయి.

## దేశంలో జమిలి ఎన్నికలు కష్టమే..!

### పార్లమెంటు, అసెంబ్లీ రెండూ ఒకేసారి సాధ్యం కావు : కేంద్రం



ఢిల్లీ: దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ ప్రస్తుతం సాధ్యం కాదని కేంద్రం ప్రభుత్వం స్పష్టం చేసింది. కొంతకాలంగా జమిలి ఎన్నికలపై చర్చలు, ఊహాగానాల సాగుతున్న నేపథ్యంలో.. పార్లమెంట్‌లో కేంద్ర న్యాయశాఖ మంత్రి ప్రకటనతో వీటికి చెక్ పెట్టినట్లయ్యింది. జమిలి ఎన్నికలపై రాజ్యసభలో పలువురు ఎంపీలు అడిగిన ప్రశ్నలకు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా ఒకేసారి లోక్‌సభ, రాష్ట్రాల విధానసభ ఎన్నికలు నిర్వహణ అంత తేలిక కాదన్నారు.ఒకేసారి ఎన్నికలు జరుపడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని, అయితే ఇందుకు అనేక కీలక అవరోధాలు, అడ్డంకులు సైతం ఉన్నాయన్నారు. రాజ్యాంగ సవరణ అవసరమని.. కనీసం ఐదు కీలక రాజ్యాంగ సవరణలు చేయాల్సి ఉంటుందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంటుందన్నారు. ఎన్నికలు పెద్ద ఎత్తున ఈవీఎంలు, వీవీపాట్స్ మిషన్స్ అవసరమని, అందుకు రూ.వేలకోట్లు ఖర్చువుతాయన్నారు. ఈవీఎంలు, వీవీపాట్స్ 15 సంవత్సరాలకంటే ఎక్కువ పని చేయవని, ప్రతి 15 ఏళ్లకు ఒకసారి అంత పెద్దఎత్తున డబ్బు ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. అదే సమయంలో ఒకేసారి జరిగే ఎన్నికలకు భారీగా పోలింగ్ సిబ్బంది, భద్రతా బలగాలు అవసరమవుతాయన్నారు.



## నియోజకవర్గ ప్రజలకు అండగా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



ప్రజాపాలన ప్రతినిధి కొందుర్గు: కొందుర్గు మండల్ విశ్వనాథ్పూర్ గ్రామంలో ఎద్దు బాలమని వైఫ్ ఆఫ్ జంగయ్య నివసిస్తున్న ఇల్లు పురాతన అయినందున గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కూలిపోవడం జరిగింది అదృష్టవశాత్తు ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడం కారణంగా ప్రమాదం తప్పింది ఇల్లు కూలిన కొద్ది సమయానికి సమాచారం అందుకున్న సర్పంచ్ శ్రీధర్ రెడ్డి అక్కడికి చేరుకొని పరిస్థితిని పరిశీలించి బాధిత కుటుంబానికి సహాయం అందే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి కొత్త ఇల్లు మంజూరు అయ్యేటట్టు చూస్తానని అన్నారు అదృష్టవశాత్తు ప్రమాద సమయంలో ఎవరూ లేకపోవడం మంచిదైందని అన్నారు గ్రామంలోని ఇంకెవరైనా పురాతన ఇళ్లల్లో నివసించేవారు సురక్షిత నివాసాలకు వెళ్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ బైరంపల్లి యాదయ్య గోపాల్ బాలాంజనేయులు చెన్నయ్య జంగయ్య రాములు శేఖర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఇల్లు కూలిన బాధితులకు టార్పాలిన్లు అందజేత



శంకరపట్నం జూలై 27 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలంలోని రాజాపూర్, మొలంగూర్ గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు ఇల్లు కూలిపోగా గురువారం స్థానిక తహసిల్దార్ గూడూరి శ్రీనివాసరావు పర్యవేక్షించి నష్టాన్ని అంచనా వేశారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కె.కేశవరెడ్డి సభ్యుడు బోడ సుధాకర్ బాధితులకు ఓదార్పునిస్తూ టార్పాలిన్ లు, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఖాజా బషీరుద్దీన్, ఎంపీటీసీ మోయిన్, బాధితుడు సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## డివిజన్లో వరద పరిస్థితులపై నిరంతరం పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి



మేడిపల్లి, జూలై 27 (ప్రజాపాలన ప్రతినిధి):పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నగరపాలక సంస్థ పరిధిలోని 11వ డివిజన్ కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి డివిజన్లో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మల్లికార్జున్ నగర్,బుద్ధనగర్లో వరద నీరు ప్రవహిస్తు,అపార్ట్మెంట్ సెల్లార్ల లో వరద నీరు వచ్చే ప్రమాదం ఉందని అపార్ట్మెంట్ వాసులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అక్కడక్కడ ఓపెన్ ప్లాట్లలో భారీ వరద నీరు చేరి డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని మున్సిపల్ సిబ్బందిచే ఓపెన్ ఏరియాలో చేరిన వాన నీటిని క్లియర్ చేయించారు. మున్సిపల్ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని, కాలనీలో చెత్త చెదారం మురికి నీరు ఎక్కడ నిలవకుండా చేయాలని సూచనలు చేశారు. కాలనీవాసులు ప్రతి ఇంటిలో పూల తొట్లలో కొబ్బరి చిప్పలలో కూలర్లలో ఎలాంటి నీటి నిలువ ఉండకుండా కాళీ చేయాలని కోరుతూ కాలనీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అశోక్ రెడ్డి,ఆదిత్య మోహన్,ప్రభాకర్ రెడ్డి,ప్రమోద్ రెడ్డి ప్రవీణ్,వెంకట్ రెడ్డి,రఘు రాములు సోమయ్య ,రాజు, రవి పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన ఇల్లు

### ప్రభుత్వం ఆదుకోవాలని ఎదురు చూపులు



చేవెళ్ల జులై 27, (ప్రజాపాలన):గత వారం ఎడతెరిపిగా కురుస్తున్న వర్షాలకు రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం లోని దామరగిద్ద గ్రామంలో జేజ వినోద ఇల్లు కూలిపోయింది, అయితే ఎవ్వరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని కుటుంబసభ్యులు తెలిపారు.ఇల్లు కూలి పోవడం వలన కుటుంబం తలదచుకోవడానికి నిధ లేక నిరాశ్రాయమైంది తమకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు..

# వరద ఉధృతి దృష్ట్యా ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, జూలై 27, ప్రజాపాలన :ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఎగువ ప్రాంతాల నుండి వరదనీరు ఉధృతంగా వస్తుండటంతో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. జిల్లాలో గోదావరి నది, వాగులలో వరదనీటి ప్రవాహం అధికమవుతున్నందున గురువారం జిల్లా కేంద్రంలోని ఎన్.టి.ఆర్. నగర్ ప్రాంతంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, డి.సి.పి. సుధీర్ రామ్నాథ్ కేకన్, ట్రైనీ కలెక్టర్ పి. గౌతమి, తహశీల్దార్ పిన్న రాజేశ్వర్, మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి పరిశీలించారు. అనంతరం హాజీపూర్ మండలంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టులో చేరుతున్న వరదనీటిని డి.సి.పి. సుధీర్ రామ్నాథ్ కేకన్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్రావు, హాజీపూర్ మండల తహశిల్దార్ రాజలింగం, ప్రాజెక్టు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన ప్రాజెక్టులు, వాగులలో వరదనీరు పెద్ద ఎత్తున చేరుతుందని, వరద పరిస్థితులలో ప్రజలకు అత్యవసర సేవలు అందించేందుకు అధికార యంత్రాంగం అందుబాటులో ఉంటుందని, వరద పరిస్థితుల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.. ఈ పరిస్థితులలో ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా కాచి చల్లార్చి వడపోసిన నీటిని త్రాగాలని, ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని తెలిపారు. జిల్లాలో 7 మున్సిపాలిటీలు, 311 గ్రామపంచాయతీలలో అధికారులు సిబ్బంది, ప్రజాప్రతినిధుల సమన్వయంతో ప్రజా రక్షణ చర్యలు చేపట్టాలని, 24 గంటల పాటు పరిస్థితులను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని, తీవ్రమైన స్థితి ఏర్పడినట్లయితే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**విద్యుత్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

జిల్లాలో ఎక్కడైనా విద్యుత్ స్తంభాలు క్రిందకి ఒరిగినా, విరిగిపోయినా, పడిపోయినా, విద్యుత్ తీగలు వ్రేలాడుతున్నా వెంటనే సమాచారం అందించడం కోసం కంట్రోల్ రూమ్ నం. 7901628369 ఏర్పాటు చేయడం జరిగిందని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తక్షణ చర్యలు చేపడతారని తెలిపారు.

**ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు**

చెన్నూర్ మండలం పొక్కూర్ గ్రామంలో బ్యాక్వాటర్ వస్తున్నందున జిల్లా కలెక్టర్, డి.సి.పి. సుధీర్ రామ్నాథ్ కేకన్, చెన్నూర్ మండల తహశిల్దార్ దేశ్ పాండేతో కలిసి పరిస్థితిని పర్యవేక్షించి లోతట్టు ప్రాంతాల గ్రామస్తులను యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అనంతరం బతుకమ్మ వాగును పరిశీలించి ప్రజల రక్షణ కొరకు తీసుకోవలసిన చర్యలపై అధికారులకు తగు సూచనలు సలహాలు చేశారు. జన్నారం మండలం రోటిగూడ గ్రామంలో గీతామందిర్ ఫంక్షన్ హాల్, బాదంపల్లి గ్రామంలోని పోచమ్మవాడలో బాదంపల్లి ఫంక్షన్, పొనకల్ గ్రామంలో బుడగజంగాల, సుందరయ్య కాలనీలో పి.ఆర్.టి.యు. భవన్, తపాల్పూర్ గ్రామంలో ఎస్.సి. కాలనీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిమ్మాపూర్ గ్రామంలో టి. డబ్ల్యు, ఎస్. నాయకపువాడ, రాంపూర్ గ్రామంలో ఎస్.టి.తండా, గొల్లవాడలో మాలసంఘం భవనం, ధర్మారం గ్రామంలో గోండుగూడలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మంచిర్యాల పట్టణంలోని ఎన్.టి.ఆర్. నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘ భవనం, దండేపల్లి మండలంలోని గుడిరేవు గ్రామంలో ఎస్.సి. కాలనీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ద్వారక గ్రామంలో మజీద్వాడలో ప్రాథమికోన్నత పాఠశాల, చెన్నూర్ పట్టణంలోని సాయిరాం ఫంక్షన్హాల్, హాజీపూర్ మండలం వేంపల్లి గ్రామంలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 970 మందికి పునరావాసం కల్పించారు,

## అతి భారీ వర్షాలు కురుస్తున్న సందర్బంగా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో బయటకు రావద్దు



మంచిర్యాల బ్యూరో, నిర్మల్, జూలై 27, ప్రజాపాలన: అతి భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో బయటకు రావద్దనివరద బాధిత నిర్మల్ జిల్లా ప్రత్యేక అధికారి మషర్రఫ్ ఫారుఖీ, జిల్లా పాలానాధికారి వరుణ్ రెడ్డిలు పేర్కొన్నారు. జిల్లా లో అతి భారీ వర్షాలు కురుస్తుండంతో తెలంగాణ ప్రభుత్వం వరద భాధిత జిల్లాలకు ప్రత్యేక అధికారులను గురువారం నిర్మల్ జిల్లా కు ప్రత్యేక అధికారిగా మషర్రఫ్ ఫారుఖీ ని నియమించడం జరిగింది.ఈ సందర్బంగా జిల్లా లో అతి భారీ వర్షాలు కురుస్తున్నందు వల్ల రేపు శుక్రవారం కూడా ఇదే మాదిరిగా ఉండడం తో ప్రజలు ఎవ్వరు కూడా బయటకు రావద్దని, అత్యవసరమైతే నే బయటకు రావాలని వారు హెచ్చరించారు.నదీ పరివాహక ప్రాంతం లోకి పశువులు గాని ,గొర్రెలు మొదలగునవి వెళ్లకుండా అలాగే చేపలు పట్టేవారు, గొర్రె కాపరులు రైతులు వెళ్లకుండా అప్రమత్తం గా ఉండవలెనని కోరుతున్నామని తెలిపారు. దిగువ పరివాహక ప్రాంతాల లో గల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.భారీ వర్షాల కారణంగా అత్యవసర సెల్ నెం.9398749227 కంట్రోల్ రూమ్ కి కాల్ చేయాలని తెలిపారు. అంతకుముందు బైంసా, సిద్దపూర్ వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు.

## మణిపూర్ హింసకాండను ఖండించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



అశ్వారావుపేట ప్రజాపాలన న్యూస్ (ప్రతినిధి )జులై 27: అశ్వారావుపేట లో మణిపూర్ హింసకాండపై అశ్వారావుపేట మండలంలో నికాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మొగలపు చెన్నకేశవ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొందరు మండల నాయకులు మాట్లాడుతూ మణిపూర్ లోని మహిళలపై దాడిని ఖండించారు . మణిపూర్ లో జరిగిన సంఘటన యావత్ భారత దేశం సిగ్గుపడాలని స్త్రీలను పూజించబడే మనదేశంలో ఇలాంటి సంఘటన జరగటం చాలా దురదృష్టకరం అని అన్నారు. ఇదేనా బిజెపి ప్రభుత్వం సమాజానికి ఇస్తున్న సందేశం ప్రధానమంత్రి వెంటనే చొరవ తీసుకొని హింసను ఆపాలని అన్నారు. అలాగే జాతీయ జెండాలోని మూడు రంగులు కలిసి ఎలా ఉన్నాయో హిందూ, క్రైస్తవ ముస్లింలు మూడు మతాలు కూడా అలాగే కలిసి ఉండాలని, ఒకరిపై ఒకరు దాడులు చేసుకోకుండా అన్ని మతాల వారు కలిసి ఉండాలని వారు అన్నారు. దేశంలో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కేంద్ర .రాష్ట్ర ప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మొగలపు చెన్నకేశవరావు జలపల్లి దేవరాజు ఎంపీటీసీ వేముల భారతి సత్యవరపు తిరుమల నంద్రు రమేష్ .జూపల్లి ప్రమోద్. మద్దు మరియమ్మ. చల్లారమాదేవి. మందపాటి నాగలక్ష్మి. వెంకన్న బాబు. కోలికపోగు వెంకటలక్ష్మి. తగరం రాజేష్. మేకా అమరనాథ్. శాఖ చక్రధరం. జల్లేపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు



ఎర్రుపాలెం జూలై 27 (ప్రజాపాలన ప్రతినిధి): మండల కేంద్రమైన టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు గురువారం మహానేత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలను ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ శ్రీ చావా రామకృష్ణ, మండలం ఎంపీపీ దేవరకొండ శిరీష,మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాస్ రెడ్డి, భీమవరం ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్ బాబు, ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు, కండ్రిక సర్పంచ్ భూక్య నాగమణి,రాము, యువజన అధ్యక్షులు కొండెపాటి సాంబశివరావు,మండల కమిటీ సభ్యులు దేవరకొండ రవి,భీమవరం గ్రామ శాఖ అధ్యక్షులు మందడపు బాబు, కర్నాటి శ్రీనివాస్ రెడ్డి, మందడు వెంకటేశ్వరరావు, ఎర్రుపాలెం టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నం రాము, కార్యదర్శి షేక్ హుస్సేన్, మహిళా మండల అధ్యక్షురాలు పులి శిరీష, మండల రైతు కమిటీ నాయకులు కత్తి రవి, మైనార్టీ నాయకులు షేక్ ఇమాంస తురాబ , షేక్ బాబుషా, మండల కమిటీ సభ్యులు పల్లె కంటి సుబ్బయ్య ,సుధీర్, దేవరకొండ ప్రభాకర్ , తదితర నాయకులు పాల్గొని ఏపీజే అబఅబ్దుల్ కలాం ఆశయాలను కొనసాగిస్తామని తెలియజేశారు.

## కాంగ్రెస్ జోష్ కు బ్రేక్

హైదరాబాద్, జూలై 27, :కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తెలంగాణ కాంగ్రెస్ లో ఉత్సాహం నింపింది. జోష్' పెంచింది. అదే సమయంలో గత ఐదారు నెలలుగా, తెలంగాణ రాజకీయాల్లో కీలకం గా మారిన, బీఆర్ఎస్ బహిష్కృత మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి అటూ ఇటూ ఊగి చివరకు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో ఆ జోష్ మరికొంత పెరిగింది. అలాగే పొంగులేటితో పాటుగా బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ అయిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణా రావు, ఇంకా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోకపోయినా ఆయన పార్టీలో చేరడం కేవలం లాంఛనమే అని తేలిపోయింది.ఆయన పార్టీలో చేరినట్లే వ్యవహరిస్తున్నారు. పార్టీ సమావేశాల్లోనూ పాల్గొంటున్నారు. జూలై 30 కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ సమక్షంలో కాంగ్రెస్ లో చేరేందుకు ముహూర్తం సైతం ఖరారైంది. కొల్లాపూర్లో జరిగే సభలో జూపల్లి కృష్ణారావు, ఆయన అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఇప్పటికే ప్రకటించారు. మరో వంక ఖమ్మంలో పొంగులేటి చేరిక సభను మరిపించేలా కొల్లాపూర్ సభను జయప్రదం చేయాలని తద్వారా పార్టీలో తన పట్టును పెంచుకునేందుకు జూపల్లి గట్టి పర్యటనలు చేస్తున్నారు. అయితే జూపల్లి చేరికను వ్యతిరేకిస్తున్న పాత కాంగ్రెస్ నాయకులు కొంత గుర్రుగా ఉన్నా, ఆయన తన దారిన తాను ముందుకు సాగుతున్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో వాతావరణం చల్లబడిన విధంగాన , రాజకీయ వాతావరణం కూడా కొంత చల్లబడినట్లు కనిపిస్తోంది. పొంగులేటి చేరిక నేపథ్యంగా తెరపైకొచ్చిన ఉచిత విద్యుత్ వివాదం విషయంలో అధికార బీఆర్ఎస్ కాంగ్రెస్ ను డిఫెన్సులోకి నెట్టే ప్రయత్నం చేసినా రోడ్లెక్కి ఆందోళనలకు దిగినా అల్టిమేట్ గా హస్తం పార్టీదే పైచేయి అయింది. అదెలా ఉన్నా ప్రతిరోజూ ఎవరో ఒకరు కాంగ్రెస్ పార్టీలోకి చేరడం కొనసాగుతూనే ఉంది. గాంధీ భవన్ లో నిత్య కళ్యాణ శోభ పరిఢవిల్లుతోంది. అయితే కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా ఏమి జరుగుతోంది అనే విషయం పక్కన పెడితే ఓ వంక చేరికలతో మంచి ఊపు మీదున్న తెలంగాణ కాంగ్రెస్ కు ఇప్పుడు చిన్న షాక్ తగిలింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఆ పార్టీకి షాకిస్తూ, యాదాద్రి డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ ను వీడి బీఆర్ఎస్ గూటికి చేరారు. ప్రగతి భవన్లో ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు సమక్షంలో ఆయన గులాబీ కండువా కప్పుకున్నారు. అంతకు ముందు ఆయన స్థానిక భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డితో కలిసి హైదరాబాద్లో మంత్రి జగదీష్ రెడ్డిని కలిశారు. అనంతరం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కాగా భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీరుపై కుంభం అనిల్ అసంతృప్తిగా ఉన్న విషయం తెలిసిందే.నిజానికి, కర్ణాటక గెలుపు, పొంగులేటి, జూపల్లి చేరికలతో కాంగ్రెస్ పార్టీలో జోష్ పెరిగినా తెలంగాణలో హస్తం పార్టీ రాజకీయాలకు ఉమ్మడి నల్గొండ జిల్లానే కీలకం. ఈ నేపథ్యంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేయి వదిలి, కారెక్కడం సంచలనంగా మారిందనే చెప్పాలి. అంతే కాదు నల్గొండ జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుల్లో కోమటి రెడ్డి, రెంత్ రెడ్డి జోడీపై పెరుగుతున్న అసంతృప్తికి అనిల్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరడం ఒక సంకేతంగా భావిస్తున్నారు. కాగా భువనగిరి కాంగ్రెస్లో ఎంపీ కోమటిరెడ్డి వర్సెస్ డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మధ్య వర్గ పోరు సాగిన విషయం తెలిసిందే. తనకు వ్యతిరేకంగా కోమటిరెడ్డి గ్రూప్ రాజకీయాలు ప్రోత్సహిస్తున్నారని, నియోజకవర్గంలో తన ఓటమికి రహస్య మంతనాలు చేస్తున్నారని అనిల్ పలుమార్లు ఆరోపించారు.అయితే ఆరోపణలు చేసింది అనిల్ కుమార్ రెడ్డి అయినా చేయించింది మాత్రం … కోమటి రెడ్డి అనూహ్యంగా రేవంత్ రెడ్డితో చేతులు కలపడాన్ని జీర్ణం చేసుకోలేని సీనియర్ నాయకులే అని అంటున్నారు. అందుకే అనిల్ కుమార్ రెడ్డి రెడ్డి బీఆర్ఎస్ లో చేరడాన్ని కేవలం చేరిక వ్యవహారంగానే చూడరాదని తెర వెంక కాంగ్రెస్ మార్క్ రాజకీయం నడుస్తోందని అంటున్నారు.

## లోతట్టు బ్రిడ్జిలు కలిగిన గ్రామాల సర్పంచులకు సూచనలు చేసిన మండల అధికారులు



ప్రజాపాలన ప్రతినిధి కొందుర్గు: కొందుర్గు మండల పరిధిలోని లోతట్టు ప్రాంతాలు లోతట్టు బ్రిడ్జిలు కలిగి నీటి ప్రవాహం అధికంగా ఉండే టేకులపల్లి ఉమె0త్యాల లాలాపేట్ గంగనగూడ విశ్వనాథ్పూర్ వెంకిర్యాల గ్రామాలను సందర్శించిన కొందుర్గు మండల తాసిల్దార్ రమేష్ కుమార్ ఎంపీడీవో ఆంజనేయులు ఎంపీఓ లాలయ్య ఈ గ్రామాలకు సంబంధించిన సర్పంచులకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు బ్రిడ్జి లు పొంగిపొర్లుతున్నాయి తద్వారా నీటి ప్రవాహం ఎక్కువగా ఉంటుంది కాబట్టి గ్రామాల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయటకి వెళ్ళకూడదని అత్యవసర పరిస్థితి లో వెళ్లాల్సి వస్తే గ్రామ సర్పంచిగాని డిప్యూటీ సర్పంచ్ గాని సమాచారం అందించి వెళ్లాలని అన్నారు అదేవిధంగా రాత్రి వేళల్లో బ్రిడ్జిలకు ట్రాక్టర్లు అడ్డు పెట్టడంగాని బార్కెట్ ఏర్పాటు చేయాలని సర్పంచులకు సూచించారు ఆహ్లాదానికి పోయి ప్రమాదం కొని తెచ్చుకుంటే చేసేదేమీ లేదని అన్నారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ రమేష్ కుమార్ ఎంపీడీవో ఆంజనేయులు ఎంపీఓ లాలయ్య వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

## శంకరపట్నంలో భారీ వర్షాలు



శంకరపట్నం జూలై 27 ప్రజాపాలన రిపోర్టర్: జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో గురువారం శంకరపట్నం మండలంలోని వాగువంకలు వంకలు పొంగి పొర్లడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు గ్రామాల్లో ఇండ్లలోకి వరద నీరు చేరడంతో జనావాసాలు జలమయమయ్యాయి. ఎగువ ప్రాంతంల నుంచి వస్తున్న వర్షం నీరుకి కొన్ని గ్రామాల్లో రోడ్లన్నీ జలమయమై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వ్యవసాయదారులు ఇటీవల వేసిన వరి నాట్లు, ఇతర పంటల రైతులు ఈ భారీ వర్షాలకు పంటలన్నీ నీట మునిగి తీవ్రంగా నష్టపోయామని వాపోతున్నారు. మండలంలోని కొత్తగట్టు గ్రామంలో 228.0మి.మీ అత్యధిక వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలియజేశారు. ఇంకా రెండు మూడు రోజులు వర్షాలు ఇలాగే కొనసాగితే ప్రజలు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## రామంతాపూర్ పెద్ద చెరువును సందర్శించిన ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, జూలై 27 (ప్రజాపాలన ప్రతినిధి): ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు రామంతాపూర్ పెద్ద చెరువు నిండి లోతట్టు ప్రదేశాలకు వరద నీరు నిలవకుండా నిర్దేశిత అవుట్ లేట్ ద్వారా వరద నీరును బయటికి పంపే మార్గాన్ని ఎస్ఎన్డీపీ పనుల ద్వారా చేపట్టి పూర్తిచేసి రామంతాపూర్ పరిసర ప్రాంత కాలనీలకు వరద ముంపు బాధను తప్పించి పరిస్థితిని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి సమీక్షించారు. రామంతాపూర్ పెద్ద చెరువులో నీరు నిలవకుండా ఎస్ ఎన్ డి పి పనుల ద్వారా పూర్తయిన అవుట్ లెట్ ద్వారా నీరు ప్రవహింప చేసినందుకు గాను స్థానిక కాలనీ వాసులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు, పురపాలక శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి లకు జీవితాంతం రుణపడి ఉంటామని వారి చిత్రపటాలకు సంతోషంగా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు పవన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జనం పల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం రవికుమార్, లేతాకుల రఘుపతి రెడ్డి, మేకల ముత్యం రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి,రంగు ప్రసాద్ గౌడ్, కంచర్ల సోమిరెడ్డి, ఏళ్ళంకి రవీందర్ రెడ్డి , స్థానిక కాలనీవాసులు పసుమర్తి నగేష్, అజిత్ రెడ్డి, మహేందర్ గుప్త, అనిల్, జయ చంద్ర రెడ్డి, జే. సి మల్లయ్య, పురుషోత్తం రెడ్డి,శ్రావణ్ ,రాజు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేయాలి: వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే.మూర్తి



ప్రజాపాలన, వనపర్తి జిల్లా ప్రతినిధి: వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం వనపర్తి జిల్లాలోని మదనాపూర్ మండల పోలీస్టేషన్ స్టేషన్ ను వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి తనిఖీచేశారు. పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను స్టేషన్ ఎస్సై కె. మురళిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్టేషన్ లో రోజువారిగా నమోదవుతున్న ఫిర్యాదులు, కేసుల రికార్డులతో పాటు పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారెక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మండల పరిధిలోని చెరువులు, వాగులను ఏపటికప్పుడు పరిశీలిస్తూ, ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధుల పట్ల అంకితభావంతో పని చేయాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యత అని ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. అక్రమ మార్గంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలను కట్టడి చేయడానికి సీసీ కెమెరాలు అమర్చేవిధంగా ప్రజలకు చైతన్య పరచాలని పేర్కొన్నారు.ప్రజలు ఎటువంటి సమాచారమైనా డయల్ - 100 ద్వారా తెలుపవచ్చు అని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు.సైబర్ నేరాల నియంత్రణ గురించి ఆయా గ్రామాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆత్మకూర్ సీఐ కే. యస్. రత్నం, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు పొలాల్లో సెల్ఫోన్లు వాడొద్దు: స్సై బోల్లెద్దు సాయికుమార్



బోనకల్, జూలై 27 ప్రజా పాలన ప్రతినిధి: జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వ్యవసాయ నిమిత్తం పొలాలకు వెళ్లే రైతులు పొలాల్లో సెల్ఫోన్లు వాడొద్దని ఎస్సై సాయి కుమార్ రైతులకు తెలియ చేశారు. పిడుగులు పడే సమయంలో సెల్ ఫోన్లు వాడుట వలన పిడుగుల బారిన పడే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు.ఊరుపులు వచ్చే సమయం లో కరెంట్ స్తంభాలు, చెట్ల కింద నిలబడొద్దని, పొలాల్లో ఉన్నప్పుడు నేలపై కూర్చోవాలని, చెట్లు కిందకు వెళ్ళవద్దు అని తెలియపరిచారు.ఇంటి ముందు కరెంట్ స్థంభాలకు కరెంట్ షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం వుంది కాబట్టి పిల్లలు, పెద్దలు ఎవరు విద్యుత్ స్థంభాలను పట్టుకోవద్దని, వచ్చే 48 గంటలు భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు ఎవరు పొలాలకు వెళ్ళవద్దని తెలిపారు. సెల్ ఫోన్ రెడియేషన్ వలన సెల్ ఫోన్ ఉన్నవారి మీద పిడుగు పడే అవకాశం ఉంటుందని, ఇంటి ముందు వున్న ఇనుప తీగలమీద తడి బట్టలు ఆరవెయ్యవద్దని,తడి చేతులతో కరెంట్ స్విచ్చులు వేయకూడదని,ఉరుములు,మెరుపులు వచ్చే సమయం లో ఇంట్లో వున్నా సమయంలో కూడా సెలఫోన్స్ స్విచ్ ఆఫ్ చేయవలెనని,ప్రాణం చాలా విలువైనదని, వచ్చే 48 గంటలు రైతుసోదరులు అత్యవసరం అయితే తప్ప ఎవరూ బయటకు రావద్దని మండలంలో ఉన్న వ్యవసాయ రైతులకు ఎస్సై సాయికుమార్ తెలియజేశారు.

## వైరా నది వరద ఉధృతిని పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



మధిర రూరల్ 27 జూలై ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గత మూడు రోజుల నుంచి నిరంతరంగా కురుస్తున్న వర్షాలకు వైరా నది ఉధృతంగా ప్రవహిస్తుంది మధిర చెరువు నిండిపోయి అలుగు పారుతుంది మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలంలోని చెరువులు వాగులు వైరా నది ఉధృతిని పరిశీలించారు ఇంకా రెండు రోజులు వర్షాలు కురుస్తున్నందువల్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పొంగిపొర్లుతున్న వాగుల వద్దకు వెళ్ళవద్దని ప్రజలకు తెలిపారు ఈ కార్యక్రమంలో.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్లి సర్పంచ్ లిపులి బండ్ల చిట్టిబాబులి బీసీ సెల్ అధ్యక్షుడు లిచిలువేరు బుచ్చి రామయ్యలి పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు లిబిట్ర ఉద్దంటయ్యలి కాంగ్రెస్ పార్టీ నాయకులు నిడమనూరు వంశీకృష్ణ, మాగం ప్రసాద్, డేవిడ్, పుట్ట పుల్లారావు, జింకల కోటేశ్వరరావు పాల్గొన్నారు

## భారీ వర్షాలతో పలు డివిజన్లో పర్యటించిన కమిషనర్ వంశీకృష్ణ





మేడిపల్లి, జూలై 27 (ప్రజాపాలన ప్రతినిధి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. కార్పొరేషన్లోని 2వ,15వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ సుభాష్ నాయక్, మేడిపల్లి ఉప సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి రవీందర్ లతో కలిసి మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ వరద ప్రాంతాలను సమీక్షించారు. లోతట్టు ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మున్సిపల్ సిబ్బందిని కమిషనర్ అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సుభాష్ నాయక్, బండారి రవీందర్ వారి డివిజన్లో భారీ వర్షాలతో ప్రజలను అప్రమత్తం చేస్తూ ముంపుకు గురి కాకుండా జెసిబితో అన్ని మ్యానువల్స్ కట్ చేసి మాన్యువల్ ద్వారా వర్షపు వరదను పంపించే ప్రయత్నం చేస్తున్నారు. అలాగే ఎక్కువ మొత్తంలో వస్తున్నటువంటి వరదను అడ్డంగా కట్టిన గోడను కులగొట్టి కిందికి కిందివారిని అలర్ట్ చేస్తూ కిందికి పంపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పి బాలరాజ్ టిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ డివిజన్ వి శ్రీనివాస్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి మల్లేష్, బేతి సుమిత్ పాల్ రెడ్డి, సౌత్ పంచవటి కాలనీ అధ్యక్షులు నర్సింగరావు జనరల్ సెక్రెటరీ సుబ్బారావు సందీప్, శ్రీశైలం, వెంకటేశ్వరరావు నాగార్జున, గిరీష్,శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## చిలుకూరులో వరద ఉధృతిని పరిశీలించిన అధికారులు



మధిర జూలై 27 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలోగత 5 రోజులుగా కురుస్తున్న వర్షాలతో వైరా నది కట్టలేరు నది పరివాహకంగా ఉన్న చిలుకూరు గ్రామానికి వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో మధిర తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో సాహెబ్ లు చిలుకూరు గ్రామాన్ని సందర్శించి వరద ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిలుకూరు గ్రామ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఇటువంటి రాకపోకలు జరపవద్దని పలు సూచనలు చేశారు. వీరి వెంట ప్రముఖ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీ తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెనుగోలను గ్రామంలో మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరావు కలిసిన మధిర నాయకులు



మధిర జూలై 27 ప్రజాపాలన ప్రతినిధిఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం పెనుగోలను గ్రామంలో టిడిపి నాయకులు నామాసత్యం దశదిన కర్మకు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు హాజరయ్యారు. మధిర దగ్గరలో ఉన్న పెనుగొలను కు తుమ్మల నాగేశ్వరావు రావడంతో ఆయన అనుంగు అనుచరులు మాదల రామారావు, మొండితోక సుధాకర్, చెరుకూరి నాగార్జున మాదల నరసింహారావులు కలిసి పాల్గొన్నారు .

## పడాల రవిందర్ జన్మదినం సందర్బంగా రక్త దానం



మంచిర్యాల టౌన్, జూలై 27, ప్రజాపాలన: పడాల రవిందర్ జన్మదినం సందర్భంగా గురువారం రోజు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా కోశాధికారి రక్త నిధి కేంద్రం ఇంచార్జి పడాల రవిందర్, మిత్ర బృందం రక్త నిధి కేంద్రంలో కేక్ కట్ చేసి సిబ్బందికి బోజనం స్వీట్స్ పంపిణీ చేశారు.అనంతరం తలస్సెమియా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల సహాయార్థం పడాల రవిందర్ 23వ సారి వారి మిత్రులతో కలసి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమమంలో ఇండియన్ రెడ్ క్రాస్ మంచిర్యాల జిల్లా ఛైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి వైస్ ఛైర్మన్ చెందూరి మహేంధర్ కమిటి సభ్యులు వి మధుసూదన్ రెడ్డి కె సత్యపాల్ రెడ్డి యెడ్ల కిషన్ రక్త నిధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 28, జులై 2023

# ఎందుకిన్ని మెడికల్ కాలేజీలు?

ఇటీవల తెలంగాణా ప్రభుత్వం చేయికి ఎముక లేకుండా ప్రకటిస్తున్న మెడికల్ కాలేజీల ఏర్పాటుకు ఒక ప్రాతిపదిక ఉన్నట్టు కనపడటం లేదు. 'జిల్లాకొకటి' అనే నిరర్థక ప్రమాణం కూడా దాటి, క్రమంగా రెవెన్యూ డివిజన్‌కి ఒకటిగా సాగుతున్నది. వాటిని ప్రకటించే విధానం చూస్తే వైద్య విద్య పట్ల ఆందోళన కలుగుతున్నది. ఇప్పటికే రాష్ట్రంలో ప్రభుత్వానివి 27, ప్రైవేటువి 29 కలిపి మొత్తం 56 వైద్య కళాశాలలుండగా, ఇవి చాలవన్నట్లు కొత్తగా మరొక ఎనిమిది మెడికల్ కాలేజీలను ప్రకటించారు. ఇలా ప్రకటించినవాటితో కలిపి రాష్ట్రంలో మొత్తం 64 మెడికల్ కళాశాలలు ఉన్నాయి. అంటే రాష్ట్రంలో ప్రతీ సంవత్సరం పదివేల మంది కొత్త డాక్టర్లు వస్తారన్నమాట. పూర్తిగా రాజకీయ కారణాలతో, అనంతంగా సాగుతున్న ఈ కాలేజీల ఏర్పాటుతో విద్యార్థులు తగిన భవిష్యత్తు లేని డాక్టర్లుగా తయారవటం తల్లిదండ్రులకూ, సమాజానికీ మంచిదేనా? ఈపాటికే ప్రతీ వెయ్యి మంది జనాభాకు ఒక డాక్టర్ ఉండాలనే ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల కంటే మించి రాష్ట్రంలో నాలుగు కోట్ల జనాభాకు నలభై వేల పైచిలుకు డాక్టర్లున్నారు. ఇకపై ఏటా పదివేల మంది కొత్తగా వస్తారు.ఒక రాష్ట్రానికి ఎంత మంది వైద్యులు అవసరం? ఎన్ని మెడికల్ కాలేజీలు అవసరం? వారికి నాణ్యమైన వైద్య విద్య, శిక్షణ అందించగలమా? ఏటా బయటికి వచ్చే వైద్యుల సర్వీసును ప్రభుత్వం ఎక్కడ ఉపయోగించుకోబోతున్నది? వారి భవిష్యత్తుకు చూపించే దారి ఏమిటి? ఇటువంటి అనేక మౌలిక విషయాల్ని పాలకులు ఎక్కడా ప్రస్తావించటమే లేదు. ఈ కాలేజీల ఏర్పాటుకు కారణాలుగా రాష్ట్ర ప్రభుత్వం వీటితోపాటు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వస్తాయంటూ ప్రచారం చేస్తున్నది. వాస్తవంగా, వాటితోపాటు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లు ఆటోమేటిక్‌గా ఏమీ రావు. కనీసం స్పెషాలిటీ సర్వీసులైనా పెరుగుతాయి కదా అనుకున్నా స్పెషాలిటీనే కాదు, నిమ్స్ లాగా సూపర్ స్పెషాలిటీ హాస్పటళ్లను కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. అందుకు మెడికల్ కాలేజీ అవసరం లేదు. మెడికల్ కాలేజీ అనేది వైద్యులను ఉత్పత్తి చేసే కర్మాగారం. ఉత్పత్తి అయిన వైద్యుల భవిష్యత్తు పట్ల కూడా పాలకులకు బాధ్యత ఉండాలి. కేవలం వైద్య విద్యకు డిమాండు ఉందని ఈ పని చేయకూడదు. రాష్ట్రంలో మిగతా అన్ని ఉద్యోగావకాశాలు మూసుకుపోయిన తర్వాత విద్యార్థులు గత్యంతరం లేక మెడికల్, ఇంజనీరింగ్ అనబడే రెండే రెండు రంగాలపైకి ఎగబడుతున్నారు. దాన్ని డిమాండు అని తిరగేసి అర్థం చేసుకోకూడదు. 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో రాష్ట్రాన్ని 25 జిల్లాలుగా విభజించే ప్రతిపాదన ఉంది కాబట్టి, వైద్యరంగంలో ప్రతీ కొత్త జిల్లాలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కడతామన్నారు. ఇప్పటివరకు ఎక్కడా అటువంటి హాస్పిటల్‌ను ఏర్పాటు చేసింది లేదు. తొమ్మిదేళ్ళ పాలనలో, ఎప్పటి నుండో నడుస్తున్న వైద్య కళాశాలలకు అనుబంధంగా కూడా సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్‌ను అభివృద్ధి చేయలేదు. కేవలం గత సంవత్సరం ప్రారంభించిన ఎనిమిది మెడికల్ కళాశాలలకు అనుబంధంగా గల పాత ప్రభుత్వ ఆసుపత్రులకు నామమాత్రంగా సూపర్ స్పెషలిస్టులను పంపాలని విఫల ప్రయత్నం చేశారు. కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ పథకంలో భాగంగా గతంలోనే కాకతీయ మెడికల్ కాలేజీకీ, అదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రులకు అనుబంధంగా ఒక్కొక్కటి రూ.150 కోట్లతో రెండు సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్ నిర్మాణమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ.30కోట్ల చొప్పున ఇచ్చి, వాటిలో సిబ్బందిని నియమించి నడుపుకోవాలి. ముఖ్యమంత్రి నిర్లక్ష్యం కారణంగా అనేక సంవత్సరాల నిరీక్షణ అనంతరం 2021లో వరంగల్‌లో సేవలు ప్రారంభించారు. అది కూడా, అందులోకి కొత్తగా డాక్టర్లను నియమించి కాదు. ఎంజీఎంలో ఉన్న వైద్యులను అక్కడ సేవలు మాన్పించి ఇటు తరలించారు. అదిలాబాద్‌లో డాక్టర్లను కొత్తగా నియమించాల్సి ఉండగా, ఆ పని చేయకపోవటం వల్ల ఇప్పటికీ అక్కడ 52 మంది సూపర్ స్పెషలిస్టు వైద్యులకు గానూ 43 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక తెలంగాణ ఏర్పడక ముందు పంజాగుట్టలోని నిమ్స్ హాస్పిటల్ ప్రధానంగా తన స్వంత నిధులతో బీబీ నగర్‌లో మరొక సూపర్ స్పెషాలిటీ శాఖను ఏర్పాటు చేసింది. దానికి కొద్దిపాటి ఆర్థిక సహాయం చేస్తే రాష్ట్రంలో మనమే నిర్మించుకున్న మరొక సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఏర్పడి ఉండేది. తెలంగాణ ముఖ్యమంత్రి ఆ చిన్న పని కూడా చేయకుండా ప్రారంభానికి సిద్ధమై ఉన్న నిమ్స్ భవనాన్ని ఖాళీ జాగా కింద ఎయిమ్స్ నిర్మాణం కోసం కేంద్రానికి అప్పగించారు. ఇదీ, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఘన చరిత్ర.ఇక ఇతర అనేక స్థాయిల వైద్య సేవల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్వాకం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన నిర్లక్ష్యం కంటే హీనంగా సాగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్యరంగానికి మొత్తం బడ్జెట్‌లో ఎలా నాలుగు శాతమే కేటాయించారో తొమ్మిదేళ్లుగా స్వరాష్ట్రంలోనూ అంతే కేటాయించారు. కొన్నిసార్లు అంతకంటే తగ్గించారు. ఫలితంగా అనేక చిన్నా, పెద్ద ఆసుపత్రుల్లోనూ, బోధనాస్థాయి ఆసుపత్రుల్లోనూ ఎటువంటి అభివృద్ధీ జరగలేదు. గత ఎనిమిదేళ్లలో ఒకటి రెండు నోటిఫికేషన్‌లు మినహా బోధనాసుపత్రులతో సహా ఎక్కడా డాక్టర్ల నియమకమే లేదు. ఫలితంగా ఇప్పటికే నడుస్తున్న మెడికల్ కాలేజీల్లోని విద్యార్థులే అధ్యాపకుల కొరతతో తీవ్రంగా నష్టపోతున్నారు. 'కనీస స్థాయి బోధనా సిబ్బంది కూడా లేదు' అన్న కారణంతో మహబూబ్‌నగర్ ప్రభుత్వ వైద్య కళాశాల గుర్తింపును గత నెలలో జాతీయ వైద్య కమిషన్ రద్దు చేసింది. ఈ పరిస్థితి వల్ల వైద్య విద్య నాణ్యత పడిపోతున్నది. సేవలపరంగానూ కరోనా వంటి క్లిష్ట సమయాల్లో ప్రజలు ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎట్లా నిలువుదోపిడీకి గురయ్యారో స్వయంగా చూశాం, అనుభవించాం. ఇటువంటి చరిత్ర కలిగిన తెలంగాణ పాలకులు ప్రజలకు వైద్య సౌకర్యాలు అందించటానికే కాలేజీలను పెంచుతున్నామని చెప్పేదంతా శుద్ధ అబద్ధం. కొత్త జిల్లాలు ఏర్పాటు చేసిన తర్వాత భూముల రేట్లు పెరగటం మినహా పరిపాలనలో ఒరిగిన ప్రయోజనం ఏమీ లేదు. ఇటువంటి పరిస్థితుల్లో ఇలా మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయటం వల్ల ఆయా చిన్న పట్టణాల్లో హడావుడి పెరుగుతుంది. రియల్ ఎస్టేటు పుంజుకుంటుంది. ప్రభుత్వానికి పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యం పట్ల నిబద్ధత ఉంటే, మొదట ప్రభుత్వాసుపత్రుల సంఖ్యను పెంచాలి. 24 గంటలు వైద్యసేవలు అందుబాటులో ఉంచాలి. ప్రతీ హాస్పిటల్‌లో వైద్య సిబ్బంది, పారామెడికల్ సిబ్బందిని శాశ్వత ప్రాతిపదికన నియమించాలి. వారి డిగ్రీలు, పనిచేయాల్సిన ప్రాంతం ఆధారంగా తగిన స్థాయిలో వేతనాలు ఉండాలి. వారి నుండి జవాబుదారీతనంతో కూడిన సేవలను రాబట్టాలి. మెడికల్ కాలేజీల ఏర్పాటు అనేది ప్రస్తుతమూ, భవిష్యత్తులోనూ వైద్యులకు గల డిమాండ్ మేరకే ఏర్పాటు కావాలి. ఇప్పటికే ఉన్న కాలేజీలలో గల బోధన, శిక్షణకు సంబంధించిన వైద్యుల తీవ్రమైన కొరతను అత్యవసరంగా పరిష్కరించాలి. ఎక్కువ మెడికల్ సీట్లున్న రాష్ట్రంగా కాదు, నాణ్యమైన వైద్యులను తయారు చేసే రాష్ట్రం అనిపించుకోవాలి.

# లక్షల కోట్ల రుణమాఫీ ఎవరికోసం?

మోదీ ప్రభుత్వ హయాంలో పెరుగుతున్న రుణాల మాఫీ, నోట్ల రద్దు, ఆధార్ అనుసంధానం తప్పనిసరి వంటి నోటిఫికేషన్‌ల ద్వారా సామాన్యులు తమ సొంత డబ్బును ఉపయోగించుకోకుండా అడ్డుకుంటున్నారు, అయితే బడా పారిశ్రామికవేత్తలకు రుణమాఫీ వల్ల ప్రయోజనం చేకూరుతుంది. మార్చి 2023తో ముగిసిన సంవత్సరంలో బ్యాంకులు రూ. 2.09 లక్షల కోట్లకు పైగా (సుమారు యుఎస్ % 25.50 బిలియన్లు) మొండి బకాయిలను రద్దు చేశాయి, బ్యాంకింగ్ రంగం మొత్తం రుణాల రద్దును రూ. 10.57 లక్షల కోట్లకు (దాదాపు 129 బిలియన్లు) తీసుకుంది. ఐదు సంవత్సరాలు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమాచార హక్కు సమాధానంలో పేర్కొంది.స్థూల నిరర్థక ఆస్తులను (జిఎన్‌పిఎ) లేదా రుణగ్రహీతలు డిఫాల్ట్ చేసిన రుణాలను - మార్చి 2023లో అడ్వాన్సులలో 3.9 శాతానికి 10 సంవత్సరాల కనిష్ట స్థాయికి తగ్గించడానికి బ్యాంకులకు ఈ భారీ రుణాల రద్దు సహాయం అందించింది. బ్యాంకుల స్థూల ఎన్‌పిఎలు రూ. నుండి పడిపోయాయి. %ఖీ%2018లో రూ. 10.21 లక్షల కోట్లు మార్చి 2023 నాటికి రూ. 5.55 లక్షల కోట్లకు, ప్రధానంగా బ్యాంకుల రుణమాఫీ కారణంగా. రిజర్వ్ బ్యాంక్ డేటా ప్రకారం, 2012-13 నుండి బ్యాంకులు రూ. 15,31,453 కోట్లు రద్దు చేశాయి. అయితే, గమనించాల్సిన విషయం ఏమిటంటే, బ్యాంకులు రద్దు చేసిన రుణాలు తిరిగి పొందని రుణాలుగా బ్యాంకు పుస్తకాలలో ఉంటాయి. గత మూడేళ్లలో రూ. 586,891 కోట్ల రుణాలు రద్దు చేయడం ద్వారా బ్యాంకులు కేవలం రూ. 109,186 కోట్లు మాత్రమే రికవరీ చేశాయని, మూడేళ్ల కాలంలో అవి 18.60 శాతం మాత్రమే రికవరీ చేయగలిగాయని సెంట్రల్ బ్యాంక్ ఆర్టీఐ ప్రత్యుత్తరం పేర్కొంది. మొత్తం డిఫాల్ట్ రుణాలు (రైట్-ఆఫ్‌లతో సహా, మూడు సంవత్సరాలలో రైట్-ఆఫ్‌ల నుండి రికవరీ చేసిన రుణాలు మినహా) మొత్తం రూ. 10.32 లక్షల కోట్లు, ఎన్వలప్ లెక్కింపు ప్రకారం. రైట్-ఆఫ్‌లతో సహా, బ్యాంకులు నివేదించిన 3.9 శాతం నుండి మొత్తం ఎన్‌పిఎ నిష్పత్తి 7.47 శాతంగా ఉండేది. ఆర్‌బిఐ ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కి ఆర్‌టిఐ ఇచ్చిన సమాధానం ప్రకారం, మార్చి 2023 తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో బ్యాంకులు రూ. 209,144 కోట్లకు పెరిగాయని, మార్చి 2022 లో రూ. 174,966 కోట్లు, మార్చి 2021లో రూ. 202,781 కోట్లు. అయినప్పటికీ, బ్యాంకు రద్దు చేసిన రుణాలు నుండి అసహ్యామైన రికవరీలను నివేదించాయి - అవి 2021లో రూ. 30,104 కోట్లు, 2022లో రూ. 33,534 కోట్లు మరియు 2023లో రూ. 45,548 కోట్లు మాత్రమే రికవరీ చేయగలవు. బ్యాంకు రుణాన్ని రద్దు చేసినప్పుడు, అది బ్యాంకు ఆస్తి పుస్తకం నుండి బయటకు వెళ్లిపోతుంది. రుణగ్రహీత రుణం తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయిన తర్వాత రికవరీకి చాలా తక్కువ అవకాశం ఉన్న తర్వాత బ్యాంకు రుణాన్ని రద్దు చేస్తుంది. రుణదాత డిఫాల్ట్ చేసిన రుణాన్ని లేదా ఎన్పీఏని ఆస్తుల వైపు నుంచి తరలించి, ఆ మొత్తాన్ని నష్టమని నివేదిస్తారు. రైట్-ఆఫ్ తర్వాత, బ్యాంకులు వివిధ ఎంపికలను ఉపయోగించి రుణాన్ని తిరిగి పొందేందుకు తమ ప్రయత్నాలను కొనసాగించాలి. వారు కూడా బందోబస్తు ఏర్పాటు చేయాలి. లాభం నుండి రాసిపెట్టిన మొత్తాన్ని తగ్గించడం వల్ల పన్ను బాధ్యత కూడా తగ్గుతుంది అని బ్యాంకింగ్ విశ్లేషకులు అంటున్నారు. అయితే, గమనించాల్సిన విషయం ఏమిటంటే, బ్యాంకులు రద్దు చేసిన రుణాలు తిరిగి పొందని రుణాలుగా బ్యాంకు పుస్తకాలలో ఉంటాయి. గత మూడేళ్లలో రూ. 586,891 కోట్ల రుణాలు రద్దు చేయడం ద్వారా బ్యాంకులు కేవలం రూ. 109,186 కోట్లు మాత్రమే రికవరీ చేశాయని, మూడేళ్ల కాలంలో అవి 18.60 శాతం మాత్రమే రికవరీ చేయగలిగాయని సెంట్రల్ బ్యాంక్ పేర్కొంది. మొత్తం డిఫాల్ట్ రుణాలు (రైట్-ఆఫ్‌లతో సహా, మూడు సంవత్సరాలలో రైట్-ఆఫ్‌ల నుండి రికవరీ చేసిన రుణాలు మినహా) మొత్తం రూ. 10.32 లక్షల కోట్లు, ఎన్వలప్ లెక్కింపు ప్రకారం. రైట్-ఆఫ్‌లతో సహా, బ్యాంకులు నివేదించిన 3.9 శాతం నుండి మొత్తం ఎన్‌పిఎ నిష్పత్తి 7.47 శాతంగా ఉండేది.

**అసహ్యామైన రికవరీలు**

బ్యాంకులు తమ పుస్తకాలలో ఎన్‌పిఎలను తగ్గించడానికి రుణాలను రద్దు చేస్తాయి, అయినప్పటికీ, వారు వ్రాసిన రుణాల నుండి అసహ్యామైన రికవరీలను నివేదించినట్లు గమనించడం ముఖ్యం. 2021లో రూ.30,104 కోట్లు,2022లో రూ.33,534 కోట్లు, 2023లో రూ.45,548 కోట్లు మాత్రమే రికవరీ చేయగలిగారని వార్తాపత్రిక పేర్కొంది."రైట్-ఆఫ్ తర్వాత, బ్యాంకులు వివిధ ఎంపికలను ఉపయోగించి రుణాన్ని తిరిగి పొందేందుకు తమ ప్రయత్నాలను కొనసాగించాలి. వారు కూడా బందోబస్తు ఏర్పాటు చేయాలి. రాబడి మొత్తం లాభం నుండి తగ్గించబడినందున పన్ను బాధ్యత కూడా తగ్గుతుంది. అసలు మొత్తం లేదా వడ్డీని తిరిగి చెల్లించడం 90 రోజుల వ్యవధిలో మిగిలిపోయినప్పుడు రుణం ఎన్పీఏగా వర్గీకరించబడుతుంది. తప్పిపోయిన రుణగ్రహీతలపై విచారణను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం వారిని ప్రోత్సహించిన తర్వాత, ప్రభుత్వ రంగ బ్యాంకులు రైటాఫ్ రుణాల రికవరీ చేసేందుకు ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించే అవకాశం ఉంది. ప్రభుత్వం ప్రభుత్వ రంగ బ్యాంకులను రైట్-ఆఫ్ రుణాలపై దృష్టి పెట్టాలని ఈ ఆర్థిక సంవత్సరంలో కనీసం ? 2 లక్షల కోట్లను రికవరీ చేయడానికి ప్రయత్నించాలని కోరింది. మొండి బకాయిలను మాఫీ చేసినందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల నుంచి నిరంతరం విమర్శలను ఎదుర్కొంటోంది. ఏప్రిల్ 2014 మరియు మార్చి 2018 మధ్య రూ. 3.16 లక్షల కోట్ల రుణాలు మాఫీ అయినట్లు ఆర్‌బిఐ గణాంకాలు చెబుతున్నాయి. 2014 వరకు 10 సంవత్సరాలలో మొత్తం 21 ప్రభుత్వ రంగ బ్యాంకులు రద్దు చేసిన రుణాలలో ఇది 166 శాతం.

**రుణ మాఫీ అంటే ఏమిటి?**

రుణాల రద్దు అనేది బ్యాంకులు తమ బ్యాలెన్స్ షీట్లను శుభ్రం చేయడానికి ఉపయోగించే సాధనం. ఇది చెడ్డ రుణాలు లేదా నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్ విషయంలో వర్తించబడుతుంది. కనీసం మూడు వరుస త్రైమాసికాల్లో తిరిగి చెల్లింపు డిఫాల్ట్‌ల ఖాతాలో రుణం చెడ్డదైతే, ఎక్స్‌పోజర్ (రుణం) రద్దు చేయబడుతుంది. ఏదైనా రుణాన్ని అందించడం కోసం బ్యాంకులు నిలిపి ఉంచిన డబ్బును రుణ మాఫీ రద్దు చేస్తుంది. రుణం కోసం కేటాయింపు అనేది బ్యాంకులు కేటాయించిన రుణ మొత్తంలో కొంత శాతాన్ని సూచిస్తుంది. వ్యాపార రంగం మరియు రుణగ్రహీత తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని బట్టి భారతీయ బ్యాంకుల్లో రుణాల కోసం ప్రామాణికమైన ప్రొవిజనింగ్ రేటు 5-20 శాతం వరకు ఉంటుంది. NPA విషయంలో, బాసెల్-III నిబంధనలకు అనుగుణంగా 100 శాతం ప్రొవిజనింగ్ అవసరం. ఈ ఏడాది ప్రారంభంలో నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌కు రిఫర్ చేసిన 12 పెద్ద దివాలా కేసుల్లో, సెక్యూర్డ్ ఎక్స్‌పోజర్‌కు వ్యతిరేకంగా 50 శాతం మరియు అన్‌సెక్యూర్డ్ ఎక్స్‌పోజర్‌కు 100 శాతం కేటాయింపులను పక్కన పెట్టాలని ఆర్‌బిఐ బ్యాంకులను కోరింది.

**రైట్-ఆఫ్ బ్యాంకులకు ఎలా సహాయపడుతుంది**

ఒక బ్యాంకు కొంత రుణగ్రహీతకు రూ. 1 కోటి రుణాన్ని అందజేసిందనుకుందాం దానికి 10 శాతం కేటాయింపు అవసరం. కాబట్టి, రుణగ్రహీత తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయ్యే వరకు వేచి ఉండకుండా బ్యాంక్ మరో రూ.10 లక్షలు కేటాయించింది. రుణగ్రహీత పెద్దగా డిఫాల్ట్ చేస్తే, రూ. 50 లక్షలు, డిఫాల్ట్ సంవత్సరంలో బ్యాలెన్స్ షీట్‌లో ఖర్చుగా పేర్కొంటూ బ్యాంక్ అదనంగా రూ. 40 లక్షలను రాయవచ్చు. కానీ రుణం మాఫీ అయినందున, ప్రొవిజనింగ్ కోసం మొదట కేటాయించిన రూ. 10 లక్షలను కూడా ఉచితంగా ఇస్తుంది. ఆ డబ్బు ఇప్పుడు వ్యాపారం కోసం బ్యాంకుకు అందుబాటులో ఉంది. చెడ్డ రుణాలను మాఫీ చేయడం వల్ల అదనపు ప్రయోజనం ఉంటుంది. లోన్ రైట్ ఆఫ్ అనేది చట్టపరమైన మార్గాల ద్వారా రుణగ్రహీత నుండి బ్యాంకు రికవరీ హక్కును తీసివేయదు. మొండి బకాయిలను రద్దు చేసిన తర్వాత, వాటిపై చేసిన ఏదైనా రికవరీ రికవరీ సంవత్సరంలో బ్యాంకుకు లాభంగా పరిగణించబడుతుంది. దీంతో బ్యాంకు బ్యాలెన్స్ షీట్ రోజీగా కనిపిస్తోంది.రుణమాఫీ చేసిన డిఫాల్టర్ల జాబితాను వెంటనే బహిర్గతం చేయాలని విపక్షాలు గగ్గోలు పెడుతున్న కేంద్రం ఖాతరు చేయడం లేదు. డిఫాల్టర్ల విషయంలో గోప్యత పాటిస్తున్నారు.ఈ గోప్యత ఎందుకు? ప్రభుత్వం ఎవరిని రక్షించడానికి ప్రయత్నిస్తోంది? ప్రభుత్వ రంగ బ్యాంకుల ఎగవేతదారుల పూర్తి జాబితాను వెంటనే బహిర్గతం చేయాలని సామాన్య ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, కొద్ది మంది సంపన్న వర్గాల రుణాలు మాఫీ చేయబడ్డాయి. ఇది పెద్ద కుంభకోణం కాదా?" అప్పులు తీర్చలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు నివేదికలు ఇచ్చినా, తమ రుణమాఫీ చేయాలన్న రైతుల విజ్ఞప్తిని బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదు. 'దేశంలో రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుంటున్న తరుణంలో, రైతుల రుణాలను మాఫీ చేయాలని అడుగుతున్న తరుణంలో, భారత ప్రభుత్వం ఆ విషయాన్ని కూడా పట్టించుకోకపోవడం లేదు.

డా . యం. సురేష్ బాబు,
అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక

# చర్చకు అడ్డంకులొద్దు...

నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు... అన్నట్టు కేంద్ర ప్రభుత్వ తీరు ఉంది. పార్లమెంట్ సమావేశాలు సజావుగా జరిగేలా చూడాల్సిన కేంద్రప్రభుత్వమే సమావేశాలకు అడ్డంపడటం ఆందోళనకరం. మోడీ ప్రభుత్వం రెండోసారి ఎన్నికైన 2019 నుంచి పార్లమెంట్ సమావేశాల్లో ప్రతిష్టంభన ఓ సాధారణ అంశంగా మారిపోయింది. ప్రభుత్వం దృష్టికి ప్రజా సమస్యలను తీసుకొచ్చి వాటి పరిష్కారానికి ప్రయత్నించే ప్రతిపక్షాలను నిలువరించేందుకు అధికారపక్షం ఎత్తులు.. జిత్తులు సాధారణమయ్యాయి. 2021 వర్షాకాల సమావేశాల్లో పెగాసస్ స్పైవేర్‌పై చర్చకు మొండిగా తిరస్కరించి పార్లమెంటు ప్రతిష్టంభనకు కారణమైంది. ఈ ఏడాది మార్చిలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా అదానీ కుంభకోణాలకు సంబంధించి ఇచ్చిన హిండెన్‌బర్గ్ నివేదికపై చర్చ విషయంలోనూ ఇదే పరిస్థితి. దేశ సంపద కార్పొరేట్ దిగ్గజానికి కట్టబెట్టిన క్రోనీ క్యాపిటలిజంపై దేశవ్యాప్తంగా చర్చ జరిగినా పార్లమెంట్‌లో ప్రధాని సమాధానం చెప్పలేదు.

తాజాగా మణిపూర్ మంటల్లో దేశం పరువు మంటగలుస్తున్నా ప్రధాని మొసలి కన్నీరు కార్చడానికి 79 రోజులు పట్టింది. మే 3న అల్లర్లు చెలరేగిన కొద్ది సేపటికే కాంగ్‌పోక్పి గ్రామంలో ఇద్దరు కుకీ గిరిజన మహిళలను వివస్త్రలను చేశారు. వారిలో ఒకరు కార్గిల్ యుద్ధ వీరుడి భార్య. రెండున్నర నెలల తరువాత వెలుగుచూసిన ఈ వీడియోతో దేశం నివ్వెరపోయింది. నిరసనలతో హోరెత్తింది. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జోక్యం చేసుకుని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ పని తాము చేయకపోతే తామే రంగంలోకి దిగాల్సి వస్తుందని హెచ్చరించిన తరువాత ప్రధాని పార్లమెంట్ బయట స్పందించారు. మణిపూర్ మత విద్వేష హింసాకాండపై తాజాగా వెలుగుచూస్తున్న కథనాలు మరింత హృదయవిదారకంగా ఉన్నాయి. స్వాతంత్ర్య సమరయోధుడి భార్యను ఇంటిలో బంధించి సజీవ దహనం చేసిన కాషాయ గూండాల కర్కశాన్ని చెప్పడానికి మాటలు చాలవు.

విద్వేషాలను విత్తడం, విభజించడం, పండించడం, అధికారాన్ని కాపాడుకోవడమే కాకుండా కార్పొరేట్ గుత్తాధిపత్యంతో ఒప్పందాలు కుదుర్చుకోవడం అన్న మోడీ - అమిత్ షా, సంఘ్ పరివార్ వ్యూహంలో భాగంగానే ఈ మారణకాండ సాగింది. ఫ్రాన్స్, అమెరికా తదితర దేశాల పర్యటనల్లో ఈ అంశంపై నిరసనలు చెలరేగినా మోడీ నోట మాట పెగలలేదు. అన్నదమ్ముల్లా కలసిమెలసి బతికిన కుకీలు, మెయితీలు బద్ధ శత్రువులయ్యారు. మెయితీ మహిళలుసైతం కుకీ యువతులను కాషాయ గూండాలకు అప్పగించారని వస్తున్న కథనాలు వారి మెదళ్లలో సంఘ్ వాట్సాప్ అబద్ధాల ఫ్యాక్టరీ రగిల్చిన విద్వేషాన్ని చాటిచెబుతున్నాయి. కుకీల హింసాకాండను నియంత్రించకపోగా, పెంచి పోషించిన సిఎం బీరేన్‌సింగ్‌ను కొనసాగించి మోడీ సర్కారు ఏమి సందేశం ఇస్తోంది? చదువు, ఉపాధి వెతుక్కుంటూ లోయలకు వెళ్లిన కుకీలను అటవీ ప్రాంతానికి తరిమికొట్టారు. వ్యాపారం, పనుల కోసం అటవీ ప్రాంతాల్లో నివాసముంటున్న మెయితీలు పారిపోయారు. కీలకమైన సరిహద్దు రాష్ట్రంలో జరుగుతున్న ఈ మారణహోమం దేశ ప్రజలందరినీ కలచివేస్తోంది. అందుకే మూలమూలనా నిరసన కార్యక్రమాలు వెల్లువలా సాగుతున్నాయి.

మణిపూర్ దురాగతాలపై పార్లమెంట్‌లో చర్చ జరగకుండా అడ్డుకునేందుకు మోడీ సర్కారు నానా ఎత్తులు వేస్తోంది. పార్లమెంట్‌లో ఇతర కార్యక్రమాలన్నింటినీ నిలిపివేసి రూల్ 267 కింద మణిపూర్ మారణహోమంపై పూర్తిస్థాయిలో చర్చించాలని, పార్లమెంట్‌లో ప్రధాని ప్రకటన చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అందుకు భిన్నంగా రూల్ 176 కింద రెండు లేదా రెండున్నర గంటల్లో చర్చ ముగించి, డబుల్ ఇంజిన్ సర్కార్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కేంద్రం యత్నించడం దుర్మార్గం. దేశ అత్యున్నత చట్టసభలో ఇంతటి కీలకమైన అంశంపై చర్చను నిరోధించడం, దాటవేయడం ప్రభుత్వ నిరంకుశ పోకడలకు నిదర్శనం. ప్రతిపక్షాలు సమన్వయంతో పార్లమెంటులో సాగిస్తున్న ఐక్య ప్రతిఘటన మరింత శక్తివంతంగా ముందుకెళ్లాలి. మోడీ సర్కారు మెడలు వంచి, మణిపూర్‌పై చర్చ జరపాలి. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలి.


## జలపాతాల వద్ద చుక్కా ముక్కా బంద్

వరంగల్, జూలై 27, :మందుబాబులు బీకేర్ పుల్.. అక్కడ ప్రకృతి అందాలను చూసి మై మరిచి మందు తాగితే రంగు పడుద్ది.. ఆ అడవిలో మందుతాగితే జరిమానా? జేబు కాళీ- వెహికిల్ సీజ్ అటవీశాఖ హెచ్చరిక బోర్డులు అడవుల్లో జలపాతాల వద్ద ఎంజాయ్ చేయడం కోసం వెళ్ళే వారికి చుక్కా-ముక్కా కామన్.. మరీ ముఖ్యంగా బొగత జలపాతాల సందర్శనకు కుటుంబ సమేతంగా వెళ్ళేవారు తనివితీరా ఎంజాయ్ చేస్తుంటారు.. ఫ్రెండ్స్ తో వెళ్ళినా, ఫ్యామిలీ మెంబెర్స్ వెళ్ళినా ఈ అడవిలో ఓ చుక్కవెస్తేనే కిక్కు. కానీ ఇప్పుడు సీన్ మారింది.. బొగత జలపాతాల వద్ద మద్యం సేవిస్తే జరిమానా తప్పదు? జేబు కాళీ చేసుకోవాల్సిందే?ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లి ప్రాంతంలోని బొగత జలపాతాల వద్ద అటవీశాఖ కఠిన నిబధనలకు శ్రీకారం చుట్టింది.. పర్యాటకులు మద్యం సేవించడం పై నిషేదం విధించారు.. వాహనాల్లో మద్యం బాటిల్స్ కలిగి వుంటే ఆ వాహనం సీజ్ చేస్తారు.. బొగత జలపాతం పరిసరాల్లో ఎక్కడ మద్యం సేవించినా రూ. 2000 రూపాయల జరిమానా? కఠిన నిబంధనలు అమలు చేస్తున్నారు.. అటవీశాఖ వాజేడు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో భోగత జలపాతాల వద్ద హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేశారు.. గీత దాటితే వేటు తప్పదని సూచిస్తున్నారు..తెలంగాణ నయాగార గా పేరుగాంచిన బొగత జలపాతం వద్దకు ప్రతినిత్యం వందల మంది పర్యాటకులు రాకపోకలు సాగిస్తుంటారు. బొగత జలపాతం ప్రక్రుతి రమణీయ దృశ్యాలను, జాలువారే నీటిని తిలకించేందుకు సుదూర ప్రాంతాల నుండి పర్యటకులు రాకపోకలు సాగిస్తుంటారు. కొంతమంది యువకులు మద్యం సేవించి, మద్యం బాటిల్స్ హల్ చల్ చేస్తున్నారు.. తనిఖీలు చేస్తున్న సమయంలో అధికారుల కళ్ళు గప్పి బ్యాగులలో మద్యం తీసుకు వెళ్తుంటారు. మద్యం మత్తులో స్నానాలకు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఇప్పటివరకు స్నానాలకు వెళ్లి మృతి చెందిన సంఘటనలుఅనేకం ఉన్నాయి. పర్యాటకుల భద్రత కోసం వారి రక్షణ కోసం అటవీశాఖ ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసారు.తెలంగాణ నయాగారగ పేరుగాంచిన జలపాతం వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటుతో పాటు నిఘా తీవ్రతరం చేశారు.అలాగే అనుమతి లేకుండా జలపాతాల వద్ద కు వెళ్ళ వద్దని పర్యాటకులకు ఫారెస్టు అదికారులు సూచించారు?

## ఆర్మూర్ బీజేపీలో ముసలం..

నిజామాబాద్, జూలై 27, :జామాబాద్ బీజేపీలో ముసలం మొదలైంది. ఇన్ని రోజులు అంతర్గత కుమ్ములాటలుగానే ఉన్నా గోడవలు ఇప్పుడు రచ్చకెక్కి ?పార్టీ ఆఫీసు మెట్లు కూడ ఎక్కాయి..ఎంపీ అర్వింద్ తీరును నిరసిస్తూ సోంత పార్టీ నేతలే హైదరాబాద్ నాంపల్లి బీజేపీ ఆఫీసులో ఆందోళనకు దిగడం ఇప్పుడు జిల్లాలో సంచలనంగా మారింది. గత కోద్ది రోజులుగా అర్వింద్ ఏకపక్ష వైఖరితో పాటు తమకు పోటిగా ఇతర నాయకులను తీసుకువచ్చి పెట్టడంపై కూడా ఫైర్ అవుతున్నారు ఆ జిల్లా బిజేపీ నేతలు. నిజామాబాద్ నుండి బుధవారం ఉదయం దాదాపు 200 మంది కార్యకర్తలు హైదరాబాద్ కు వెళ్లారు. తమను కాదని కోత్త వారిని పార్టీలోకి తీసుకు వస్తున్నారంటూ ఆరోపించారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నుంచి వచ్చిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు.. తమకు తెలియకుండానే మండల అధ్యక్షులను ఏలా మారుస్తారు అని ప్రశ్నించారు? తమకు న్యాయం చేయకపోతే రాజీనామాకు సిద్ధమని ప్రకటించారు.. కోద్ది కాలంగా జిల్లా పార్టీలో అర్వింద్ ఒంటెద్దు పోకడలపై సోంత పార్టీ నాయకులే గుర్రుగా ఉన్నారు. ఆర్మూరులో ప్రోద్దూటురి వినయ్ రెడ్డి 2017 నుండి పార్టీలో కొనసాగుతున్నారు. 2018 లో బిజేపీ తరుపున పోటీ చేసారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఎక్కువ మెజార్టీ కోసం కృషి చేసి సక్సెస్ అయ్యారు. ఇప్పుడు గ్రౌండ్ అంత సిద్ధం అయ్యాక.. అక్కడ రాకేష్ రెడ్డి అనే అతన్ని పార్టీలో జాయిన్ చేసుకోని అతనికే టికెట్ అంటూ ప్రకటించడం ఇప్పుడు వివాదస్పందంగా మారింది. ఇప్పుడు వేసిన మండల అధ్యక్షుల లిస్ట్ లో కూడ వినయ్ రెడ్డి ఇచ్చిన ఒక్క పేరు కూడ లేకపోవడంతో ఆగ్రహించిన వినయ్ రెడ్డి ఇప్పుడు ఈ ఆందోళనకు పిలుపునిచ్చారు. రాకేశ్ రెడ్డి అనే వ్యక్తిని తీసుకురావడంతో క్యాడర్ లో ఇంట్రెస్ట్ లేకపోయిన అర్వింద్ సోంత ప్రయోజనాలక కోసం తీసుకువచ్చారని ఫైర్ అవుతున్నారు వినయ్ రెడ్డి.ఇక అటు బాల్కోండ లోను క్యాడర్ తో సంబంధం లేకుండా మల్లిఖార్జున్ రెడ్డిని తీసుకురావడం పై ఫేర్ అవుతున్నారు. అక్కడ గతంలో పోటీ చేసిన రాజేశ్వర్.. సునీల్ రెడ్డిని తీసుకోవాలని క్యాడర్ కోరినప్పటికీ తీసుకోకుండా మల్లిఖార్జున్ రెడ్డిని తీసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీళ్లందరికి టికెట్ హమీ అర్విందే ఇస్తున్నారని.. ఇది పార్టీ సిద్దాంతాలకు వ్యతిరేకమంటున్నారు. ఇప్పటికైనా అర్వింద్ తీరులో మార్పు రాకపోతే పార్టీ మారడానికి కూడ సిద్దమంటున్నారు నిజామాబాద్ బీజేపీ నేతలు.

## మణిపూర్ మహిళల నగ్న ఊరేగింపు కేసు సీబీఐకి అప్పగింత!



న్యూఢిల్లీ: మణిపూర్‌లో ఇద్దరు మహిళలను అల్లరి మూకలు నగ్నంగా ఊరేగించిన కేసును కేంద్ర ప్రభుత్వం సీబీఐకి అప్పగించినట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. కేసు విచారణను రాష్ట్రం వెలుపల నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిసింది. అస్సాంలోని కోర్టు ఈ కేసు విచారణను చేపట్టే అవకాశముంది. మహిళల నగ్న ఊరేగింపును వీడియో తీసేందుకు ఉపయోగించిన మొబైల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం. ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌లో మీతీ, కుకీ తెగల మధ్య ఘర్షణలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇద్దరు మహిళలను అల్లరిమూకలు నగ్నంగా ఊరేగించడం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. పార్లమెంట్‌ను సైతం ఈ ఘటన కుదిపేసింది. పార్లమెంట్‌లో చర్చ చేపట్టాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. కేంద్రంపై అవిశ్వాస తీర్మానం కూడా ప్రవేశపెట్టాయి. మణిపూర్‌లో పరిస్థితిని తెలుసుకునేందుకు ప్రతిపక్ష ఎంపీలు ఈ నెల 29, 30న ఆ రాష్ట్రంలో పర్యటించనున్నారు.

# అతలాకుతలం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టు నిర్వాహణ పై స్థానిక ప్రజల అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కడెం ప్రాజెక్టు ను పట్టించుకోలేద, పరిస్థితి ని స్వయం గా పరిశీలించడానికి వచ్చిన మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మెల్యే రేఖా శ్యాం నాయక్ , జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి లను కాంగ్రెస్ నాయకులు, స్థానికులు అడ్డుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**శ్రీరాం సాగర్ ప్రాజెక్టు నుంచి వదిలిన నీరు, ఆందోళన లో పరివాహక ప్రాంతం ప్రజలు.**

కడెం ప్రాజెక్ట్ దిగువన ఉన్న గ్రామాలు బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితి నెలకొంది. ఎగువ ప్రాంతాల నుంచి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరడంతో.. జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టానికి (700 అడుగులు) దాటిపోయింది. ప్రాజెక్టు పైనుంచి వరద ఎత్తిపోస్తుంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు కడెంపెద్దూరు మండల కేంద్రంలోని కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టుకు వరదనీరు పోటెత్తడంతో రికార్డు స్థాయిలో 3 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోంది. అదేవిధంగా శ్రీరాం సాగర్ ప్రాజెక్టు నుంచి 26 గేట్లు తెరిచి కిందికి నీళ్ల వదలడంతో గోదావరి ప్రవాహం భారీగా పెరిగింది. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. ముంపు గ్రామాలను గుర్తించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వచ్చే వరద నీరు భారీగా చేరడంతో గేట్ల పైనుంచి నీరు ప్రవహిస్తోంది. ఇదే పరిస్థితిలో కొనసాగితే ముప్పు తప్పదన్న భావన స్థానికుల్లో నెలకొంది. ఈ నేపథ్యంలోనే లోతట్టు ప్రాంతాల ప్రజలను సంబంధిత అధికారులు అప్రమత్తం చేశారు. గత ఏడాది వరద ఉధృతి కారణంగా అపారనష్టం వాటిలినట్లు స్థానికులు చెబుతున్నారు.

**నీట మునిగిన సమ్మక్క-సారలమ్మ గద్దెలు**

భారీ వర్షాలతో తెలంగాణ అతలాకుతలమవుతోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వర్షాలకు రోడ్లపై వరద నీరు చేరింది. దీంతో రాకపోకలు స్తంభించిపోయాయి. మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయం నీట మునిగింది. వరదనీటిలో గద్దెలు మునిగిపోయాయి. గ్రామంలోకి భారీగా వరద నీరు చేరుకుంటోంది.

**ఏపీ, తెలంగాణ మధ్య రాకపోకలు బంద్**

కుండపోత వర్షాలతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై మున్నేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ఏపీ, తెలంగాణ మధ్య రాకపోకలు స్తంభించాయి. ఎన్టీఆర్ జిల్లా నందిగామలోని ఐతవరం గ్రామం సమీపంలో జాతీయ రహదారిపై ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మోరంచపల్లి గ్రామస్థులందరూ సురక్షితం. హెలికాప్టర్లు, బోట్ల ద్వారా అధికారులు బాధితులను రక్షించారు. సహాయక చర్యల్లో 2 ఆర్మీ హెలికాప్టర్లు పాల్గొన్నాయి. 6 ఫైర్ డిపార్ట్‌మెంట్ బోట్ల ద్వారా మరి కొంత మందిని తరలించారు. గ్రామం మొత్తాన్ని ఖాళీ చేయించినట్లు అధికారులు తెలిపారు. మోరంచ వాగులో చిక్కుకున్న ఆరుగురు **కూలీలను హెలికాప్టర్ ద్వారా రక్షించారు.**

తెలంగాణ చరిత్రలో అత్యంత భారీ వర్షం నమోదైంది. గత 24 గంటల్లో ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేటలో 649.8 మిమీ (64 సె.మీ) వర్షంపాతం నమోదైంది. ములుగు జిల్లా వాజేడులో 2013 జులై 19న 24 గంటలలో 517.5 మిమి వర్షంపాతం నమోదైంది. ఇప్పుడు దానిని మించిన రికార్డు వర్షపాతం నమోదైంది.

ఖమ్మంలో మున్నేరు వాగు పొంగి ప్రవహిస్తుండటంతో.. లోతట్టు ప్రాంత ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. హైదరాబాద్ నగరంలో ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతోంది. నగరంలో నేడు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

భూపాలపల్లి జిల్లా పరకాల ప్రధాన రహదారిపై ఉన్న మోరంచపల్లి గ్రామం వద్ద వాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. గణప సముద్రం



చెరువు అలుగు పోస్తుండటం.. ఆ వరదంతా మోరంచ వాగులోకి వస్తుండటంతో.. గతంలో ఎన్నడూ లేని విధంగా ఊరంతా నీట మునిగింది. గ్రామస్థులు ఇళ్లపైకి ఎక్కి సాయం కోసం అర్థిస్తున్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ హెల్ప్ లైన్ నంబర్లను ప్రకటించింది. సహాయం కోసం 1800425 1980, 9701999645 నంబర్లలో సంప్రదించాలని సూచించింది. 7999100300 నంబర్‌కు వాట్సాప్ ద్వారా సమాచారం ఇవ్వొచ్చని సూచించింది.

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ముత్యంధార జలపాతం సందర్శనకు వెళ్లిన 134 మంది పర్యాటకులు సురక్షితం. జలపాతాన్ని సందర్శించి వెనక్కి వస్తుండగా మామిడివాగు ఉప్పొంగడంతో చిక్కుకుపోయిన పర్యాటకులు. మంత్రి సత్యవతి రాథోడ్ ఆదేశాలతో రక్షణ చర్యలు చేపట్టిన ఎన్డీఆర్ఎఫ్ బలగాలు.

భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ వాతావరణశాఖ రాష్ట్ర ప్రజానీకానికి హెచ్చరికలు జారీ చేసింది. రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్రంలో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేసింది. వికారాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, పెద్దపల్లి, కరీంనగర్, మహబూబాబాద్, సూర్యాపేట, ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని.. అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. మహబూబ్‌నగర్, కామారెడ్డి, మెదక్, మంచిర్యాల, నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, సిద్ధిపేట, జనగాం, హనుమకొండ, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది.

శుక్రవారం ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, కామారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్‌తోపాటు మేడ్చల్, యాదాద్రి, సిద్ధిపేట, మహబూబాబాద్ భద్రాద్రి, నిజామాబాద్, నిర్మల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హనుమకొండ, వరంగల్, జనగాం, **మహబూబ్‌నగర్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ ఇచ్చింది.**

ఎగువ నుంచి భారీ వరద ప్రవాహం వస్తుండటంతో భద్రాచలం వద్ద గోదావరి నది ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. గురువారం ఉదయం 9 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 50.50 అడుగులుగా ఉంది. ప్రస్తుతం ఇక్కడ రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. వరద ప్రవాహం 53 అడుగులకు చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. భద్రాచలం వద్ద గోదావరిలో 12.86 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది.

నిర్మల్ జిల్లాలో కడెం ప్రాజెక్టు గేట్ల పై భాగం నుంచి వరద ప్రవహిస్తోంది. ఈ ప్రాజెక్ట్ ఇన్‌ఫ్లో సామర్థ్యం 3.5 లక్షల క్యూసెక్కులు కాగా.. 6 లక్షల క్యూసెక్కులకుపైగా వరద వస్తోంది. కాగా కడెం ప్రాజెక్ట్ నాలుగు గేట్లు మొరాయించడంతో.. వాటిని తెరిచేందుకు అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే 14 గేట్లు తెరిచినప్పటికీ.. ప్రమాదకర స్థాయిలో వరద ప్రవహిస్తోంది.

**మూసీకి వరద ఉధృతి**

భారీ వర్షాలతో హైదరాబాద్‌లోని మూసీ నదికి వరద ఉధృతి భారీగా పెరుగుతోంది. ముసారాంబాగ్ బ్రిడ్జిని తాకుతూ నది ప్రవాహం కొనసాగుతోంది. వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉండటంతో అంబర్‌పేట పరిధిలోని మూసీ పరివాహక ప్రాంతాలైన లంక బస్తీ, కమలానగర్, కృష్ణానగర్, తులసీరామ్‌నగర్, అంబేద్కర్ నగర్ ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశాలున్నాయని అధికారులు హెచ్చరించారు. ఈ ప్రాంతాలవారికి అంబర్‌పేటలోని మహారాణా ప్రతాప్ హాల్లో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇక భారీ వరదలతో కాజీపేట రైల్వే స్టేషన్‌లోకి వరద నీరు చేరింది. ట్రాక్‌పై నాలుగు అడుగుల మేర నీరు నిలిచాయి. దీంతో పలు ట్రైన్లు రద్దు చేశారు. మరికొన్నింటిని దారి మళ్లించారు.

## ‘ఆరుగురు కొట్టుకుపోయిన్రు..

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి కేటీఆర్ గారి కోసం మేం ట్రైం చేశాం. మంత్రి సత్యవతి రాథోడ్‌తోనూ మాట్లాడినం. వాగు దాటకం రెస్క్యూ టీం వాళ్ల కావటంలేదు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వెనక్కి వచ్చేశాయి. ఒక హెలికాప్టర్ ఇచ్చివారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరుతున్నాం. అటు మూడు గ్రామాల ప్రజలు ఉన్నారు. ముఖ్యంగా వంద మంది చాలా డేంజర్‌లో ఉన్నరు. ఆరుగురు కొట్టుకుపోయినట్లు తెలిసింది.ఇప్పటికైనా యుద్ధప్రతిపాదికన ఈ ప్రాంత ప్రజలను కాపాడటం కోసం హెలికాప్టర్‌ను ఇవ్వాలి. ఈ ఊర్ల చూట్టూ చెరువులు, వాగులే ఉన్నయ్. ఇప్పటికే పలు గ్రామాల్లో కుటుంబాలు కొట్టుకుపోయినయ్. ఇప్పుడు ఏటూరు నాగారం కొండాయిలో ఆరుగురు కొట్టుకుపోయారు. మరో వంద మంది ప్రమాదంలో ఉన్నరు. చుట్టూ వాగులే ఉన్నయ్. వాళ్లు ఎటూ రాలేని పరిస్థితి. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి ములుగు ప్రాంతాలనికి ప్రత్యేకంగా హెలికాప్టర్ ఏర్పాటు చేయాలి. ఆ ప్రాంత ప్రజలను కాపాడాలని చేతులెత్తి మ్నెక్కుతున్నా.” అని సీతక్క కన్నీరు పెట్టుకున్నారు.అంతకు ముందు ములుగు నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాలను ఆమె సందర్శించారు. నడుము లోతు వరద నీటిలో నడిచి బాధితులను పరామర్శించారు. ప్రజలతో మమేకమై వారి కష్టాలను తెలుసుకున్నారు. బాధితులకు ఆహారం, నీరు వంటి అవసరమైన సామాగ్రిని పంపిణీ చేశారు.

## వర్షాలను కూడా రాజకీయం చేయడం సరికాదు..

(మొదటి పేజీ తరువాయి)

హుస్సేన్ సాగర్‌లో వరద పరిస్థితిని మంత్రి కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. వర్షకాలం ప్రారంభానికి ముందే నాలాల్లో పూడిక తీశామని చెప్పారు. చెరువుల్లోనూ తక్కువ నీటిమట్టం ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నామని వెల్లడించారు. నగరంలో ఎస్సార్‌డీపీ చేపట్టకముందు లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యేవని చెప్పారు. విపత్కర పరిస్థితుల్లో చేతనైతే ప్రతిపక్షాలు సహాయక చర్యల్లో పాల్గొనాలని మంత్రి కేటీఆర్ సూచించారు. వర్షాలను కూడా రాజకీయం చేయడం సరికాదన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ప్రాణనష్టం జరుగకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో 14 బ్రిడ్జిలు మంజూరు చేశామన్నారు. అనంతరం ముసారంబాగ్ వద్ద మూసీనదిపై ఉన్న బ్రిడ్జిని మంత్రి కేటీఆర్ పరిశీలించారు.

## ఆగస్టు నాటికి గులాబీ జాబితా...

హైదరాబాద్, జూలై 27, :బీఆర్ఎస్ అధ్యక్షుడు , ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు రెండు దశల్లో వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ అభ్యర్థుల పేర్లను ప్రకటించడానికి సిద్ధంగా ఉన్నారా? 60 మందిని జూలై 24న ప్రకటిస్తానని, మిగిలిన 59 మంది అభ్యర్థులను ఆగస్టు 24న ప్రకటిస్తానని కెసీఆర్ సెలవిచ్చారు. ఆగస్టు 24వ తేదీన ప్రకటించడానికి కెసీఆర్ ఓ లాజిక్ కూడా చెప్పారు రెండు తేదీలు కలిపి తన అదృష్ట సంఖ్య 6ని చెప్పారు. అయితే కెసీఆర్ ఇలా తొందరపడి అభ్యర్థులను ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే ప్రకటించడం తెలంగాణ రాజకీయాల్లో చర్చకు దారి తీసింది.దాదాపు 14 మంది మంత్రులు, ఇతర పార్టీల నుంచి మారిన 16 మంది ఎమ్మెల్యేలకు తొలి దశలో టిక్కెట్లు దక్కే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. కేసీఆర్ తో సహా 31 మందికి తొలి దశలో సీట్లు వస్తాయి అని ప్రచారం జరుగుతోంది. సర్వే నివేదికలను బట్టి జాబితాను మార్చడానికి పార్టీ అధినేతకు అవకాశం, సమయం ఉంటుందని బిఆర్ ఎస్ వర్గాలు పేర్కొంటున్నాయి.ఈ ఎన్నికల్లో కొత్త ముఖాలను రంగంలోకి దింపాలని కేసీఆర్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌లో టిక్కెట్ల కోసం డిమాండ్ ఉన్న నేపథ్యంలో వామపక్ష పార్టీలతో ముందస్తు ఎన్నికల పొత్తుకు కేసీఆర్ సిద్ధంగా లేరు అని తెలుస్తోంది.గత అనుభవాలను పరిశీలిస్తే ఎన్నికలు అనగానే కేసీఆర్ కు ఉత్సాహం ఉరకలేస్తుంది. 2019 జూన్‌లో పదవీకాలం ముగియడానికి తొమ్మిది నెలల ముందే అంటే 2018 సెప్టెంబర్ 6న అసెంబ్లీని రద్దు చేసారు. అదే రోజు 105 స్థానాలకు పార్టీ అభ్యర్థులను ప్రకటించిన సంగతి తెలిసిందే. అప్పట్లో సెప్టెంబర్ 6న ప్రకటించడానికి కారణం లేకపోలేదు. 6 కెసీఆర్ లక్కీ నెంబర్. అన్ని పార్టీల కంటే ముందే అభ్యర్థులను ప్రకటించే కేసీఆర్ ఈ సారి కూడా తొలి జాబితాను ప్రకటించడానికి ఉవ్విళూరుతున్నారు. ఎన్నికలు జరగడానికి ఇంకా చాలా సమయం ఉంది. ఆగస్టు 24లోపు రెండు జాబితాలను ప్రకటిస్తానని ప్రకటించి అన్ని పార్టీలను అబ్బురపరుస్తున్నారు. మెజారిటీ రాజకీయ పార్టీలు సాధారణంగా అభ్యర్థుల జాబితాను ముందే ప్రకటించకుండా సస్పెన్స్ కొనసాగిస్తాయి.నోటిఫికేషన్ వచ్చాక అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తాయి.

## చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన తాతినేని పద్మావ తికి శుభాకాంక్షలు తెలిపిన మొండితోక జగన్ మోహ న్ రావు



విజయవాడ జూలై 27 ప్రజా పాలన ప్రతినిధి నగర శివారు తాడిగడప లోని అన్నే వారి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చై ర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో శాస నసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొని కేడీసీసీబీ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన తాతినేని పద్మావతికి పాలక మండలి డైరెక్టర్లకు అభి నందనలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారుఅనంత రం ఉమ్మడి కృష్ణా జిల్లా, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన శాసనసభ్యులు, మంత్రులతో కలిసి కేడీసీసీబీ చైర్మన్ తాతినేని పద్మావతిని శాలువాతో సత్కరించారు.

## డాక్టర్ తేజశ్వి జల్లేపల్లికి గోల్డ్ మెడల్

**డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీచే ప్రదానం**

**ఆధునిక వైద్యాన్ని ప్రజలందరికీ చేరువ చేయడమే లక్ష్యమన్న డాక్టర్ తేజశ్వి**




గుంటూరు,ప్రజా పాలన ప్రతినిధి : నగరంలో ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ గా సేవలందిస్తున్న డాక్టర్ తేజశ్వి జల్లేపల్లికి యూనివర్సిటీ గోల్డ్ మెడల్ లభించింది. డీఎం కార్డియాలజీ కోర్సులో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినందుకు గాను డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ వారు ఈ స్వర్ణ పతకాన్ని అందజేశారు. ఇటీవల నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ తేజశ్వి స్వర్ణ పతకాన్ని అందుకున్నారు. తేజశ్వి గోల్డ్ మెడల్ సాధించడం పట్ల ఆమె తల్లిదండ్రులు రామకోటేశ్వరరావు, విజయ, సోదరుడు రవితేజతో పాటు ఆమె భర్త, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ నిశాంత్ సంతోషం వ్యక్తం చేశారు. తేజశ్వి స్వర్ణ పతకం సాధించడం తమకు గర్వకారణమని వారు హర్షం వెలిబుచ్చారు. ఇంటర్వెన్షల్ కార్డియాలజిస్ట్ గా ప్రభావంతమైన సేవలందిస్తూ, యూనివర్సిటీ గోల్డ్ మెడల్ సాధించిన డాక్టర్ తేజశ్వికి పలువురు వైద్య ప్రముఖుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. యూనివర్సిటీ గోల్డ్ మెడల్ సాధించడంతో తన బాధ్యత మరింత పెరిగినట్లయిందని, అత్యాధునిక కార్డియాక్ వైద్య సేవలను ప్రజలందరికీ చేరువ చేయడమే తన లక్ష్యమని డాక్టర్ తేజశ్వి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## దేశ ఖ్యాతిని ఇనుమడింప జేసిన అబ్దుల్ కలాం

**రైతు విభాగం జోనల్ ఇంఛార్జి కడవకొల్లు నరసింహారావు**



అవనిగడ్డ జులై 27 ప్రజాపాలన : మాజీ రాష్ట్రపతి ఏ.పీ.జే అబ్దుల్ కలాం తన ప్రతిభా పాటవాలు ద్వారా భారత దేశం ఖ్యాతిని నలు దిశలా వ్యాపింప జేశారని కృష్ణ ఎన్టీఆర్ గుంటూరు జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంఛార్జి కడవకొల్లు నరసింహారావు పేర్కొన్నారు. అవనిగడ్డ వైఎస్ఆర్సీపీ కార్యాలయం వద్ద గురువారం ఏ.పీ.జే అబ్దుల్ కలాం గారి 8వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన అబ్దుల్ కలామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కడవకొల్లు మాట్లాడుతూ తుది శ్వాస వరకు భరతమాత సేవలో తరించి,దేశ ఉజ్వల భవిత కోసం తపించిన మహా తపస్వి అబ్దుల్ కలాం అన్నారు. భారతావనికి విశిష్ట సేవలు అందించి భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన బహుముఖ ప్రజ్ఞాశాలి,మిస్సైల్ మ్యాన్,మాజీ రాష్ట్రపతి,భారతరత్న డాక్టర్ ఏ.పి.జె అబ్దుల్ అని కొనియాడారు. ఆయన దేశానికి చేసిన సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సి చైర్మన్ కొక్కులిగడ్డ వీర వెంకటేశ్వరరావు,ఎంపీపీ తుంగల సుమతీ దేవి,జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీ నారాయణ, సర్పంచ్ గౌరుముచ్చు ఉమా, వైఎస్సార్సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు,మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ బాషా,సచివాలయ నాగాయలంక మండల కన్వీనర్ మద్ది చిన్నా, శ్రీ లంకమ్మ అమ్మవారి గుడి చైర్మన్ అన్నపరెడ్డి రాందాస్,ఉప సర్పంచ్ కోడూరు సత్యనారాయణ,వైఎస్ఆర్సిపి నాయకులు గార్లపాటి గోపి,షేక్ ఖాదర్ వలీతో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరుణ్ టీంలోకి ప్రఖ్యాత న్యూరో సర్జన్ డాక్టర్ పువ్వాడ రామకృష్ణ



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి: కోస్తాంధ్ర ప్రజలకు అత్యున్నత శ్రేణి హృద్రోగ వైద్య సేవలందిస్తున్న వరుణ్ కార్డియాక్ సైన్సెస్ టీంకు ప్రఖ్యాత న్యూరో సర్జన్ డాక్టర్ పువ్వాడ రామకృష్ణ జత కలిశారు. ఈ దిగ్గజ వైద్య నిపుణుడి చేరికతో 'వరుణ్'లో న్యూరో వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. దీంతో వరుణ్ కార్డియాక్ సైన్సెస్ విస్తృతమై వరుణ్ కార్డియాక్ అండ్ న్యూరో సైన్సెస్ గా రూపాంతరం చెందింది. ఈ వివరాలను తెలియజేసేందుకు బెంజ్ సర్కిల్ ట్రెండ్ సెట్ మాల్ సమీపంలోని వరుణ్ కార్డియాక్ సైన్సెస్ లో గురువారం మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో వరుణ్ కార్డియాక్ అండ్ న్యూరో సైన్సెస్ చైర్మన్, ప్రముఖ కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ గుంటూరు వరుణ్ మాట్లాడుతూ అపార అనుభవం కలిగిన డాక్టర్ పువ్వాడ రామకృష్ణను తమ టీంలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నామని అన్నారు. అనంతరం డాక్టర్ పువ్వాడ రామకృష్ణ మాట్లాడుతూ వరుణ్ కార్డియాక్ అండ్ న్యూరో సైన్సెస్ ద్వారా మరింత అధునాతన న్యూరో వైద్య చికిత్సను ప్రజలకు అందజేస్తానని అన్నారు. న్యూరో సర్జరీ సేవలతో పాటు, హెడ్ ఇంజురీలు, మెదడు, వెన్నెముక సమస్యలు, చిన్నపిల్లలు, నవజాత శిశువుల్లో నాడీ సంబంధ వ్యాధులకు సమగ్ర చికిత్సలను అందిస్తామని తెలిపారు. అన్ని రకాల న్యూరో సమస్యలకూ హెల్ప్ లైన్ నంబర్లు 9848122144, 9493661879లలో సంప్రదించవచ్చునన్నారు.

## రైతు శ్రేయస్సు రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం: ఎమ్మెల్యే సింహాద్రి



అవనిగడ్డ జూలై 27 ప్రజాపాలన :రైతాంగానికి నష్టం జరిగిందని తెలిసిన వెంటనే సంబంధిత అధికారులతో పరిశీలన చేసి రైతులకుజరిగిన నష్టం నిఅంచనాలువేసి,ఆ నష్టపరిహారంరైతులుకు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందంజలో ఉంటుందని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. గత మూడు రోజులుగా అల్పపీడనం ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు ఘంటసాల మండలంలోని పలు గ్రామాలలో ముంపు గురైన పంట పొలాలను ప్రజా ప్రతినిధులతో వైసిపి పార్టీ నాయకులు,కార్యకర్తలు, రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతాంగాన్ని కి,ప్రజలకుని పలు నష్టాలు జరుగుతూనే ఉంటాయి కానీ ప్రతిపక్ష పార్టీ నాయకుడు చేస్తున్న,దుష్ట ప్రసారం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో దివిసీమ ప్రాంతానికి రైతాంగానే జరిగిన నష్టాన్ని మీరు కానీ మీ ప్రభుత్వం కానీ పరిహారం అందించిన సంఘటన ఉన్నాయా అని ఆయన ప్రశ్నించారు..ఏదో ఎన్నికలు దగ్గర పడుతున్నాయని ప్రజలను రైతులను మభ్యపెడతానికి దుష్ప్రచారాలు చేయటమే తప్ప,రైతులు గానీ,ప్రజలు నష్టపరిహారం అందించిన దాఖలాలు లేవని ఆయన అన్నారు. భారీ వర్షాలు కురిసిన రైతన్న నష్టం జరిగితే అది ప్రభుత్వం వైఫల్యం అని ప్రశ్నించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.రైతాంగానికి మేలు చేయాలి అనే సంకల్పంతో డెల్టానీకీకరణ పనుల్లో భాగంగా వందలాది కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేస్తేఆనిధులను దారి మళ్లించి,రైతులకు నష్టాన్ని చేకూర్చింది నువ్వు కాదా అని మండలి బుద్ధ ప్రసాద్ పై మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు,మాజీ మంత్రి దేవినేని ఉమా,మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్ లు ప్రకృతి వైపరీత్యాలను అడ్డుపెట్టుకుని ప్రభుత్వంపై విమర్శలు చేయడాన్నీ రమేష్ బాబు తప్పు పట్టారు.రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని,రైతుకు నష్టం కలిగిన ప్రతిసారి ప్రభుత్వం ఆదుకుంటుందని ఈ సందర్భంగా వెల్లడించారు. భారీ వర్షాలకు గురైన పంట పొలాలను సంబంధిత అధికారులతో పరిశీలించి ఒక నివేదికను తీసుకుని ప్రభుత్వ ఉన్నత అధికారులకు తెలియజేసి జరిగిన నష్టాన్ని అదే విధంగా తన వంతు కృషి చేస్తానని రైతులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు తుమ్మల మురళి,ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, డ్రైనేజ్ శాఖ డీఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు,చల్లపల్లి ఏఈ కె హరీష్, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ ప్రవీణ్ లతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు,స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎం.కిసాన్ సమృద్ధి కేంద్రాలతో రైతాంగానికి బహుళ ప్రయోజనాలు: బిజెపి నేత రాజశేఖర్



నూజివీడు, జూలై 27, ప్రజాపాలన, ప్రతినిధి: ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాల వలన రైతాంగానికి బహుళ ప్రయోజనాలు కలుగుతాయని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిపూడి రాజశేఖర్ అన్నారు. గురువారం ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్ ద్వారా దేశ వ్యాప్తంగా కిసాన్ సమృద్ధి కేంద్రాలను ప్రారంభించగా ఆ కార్యక్రమాన్ని నూజివీడులో దృశ్య మాధ్యమాల ద్వారా ఆయా కేంద్రాల వద్ద రైతులు, బిజెపి శ్రేణులు పాల్గొని వీక్షించారు. నూజివీడు గ్రోమోర్ ఫర్టిలైజర్ విక్రయ శాలలో ఏర్పాటు చేసిన కిసాన్ సమృద్ధి కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మల్లిపూడి రాజశేఖర్ మాట్లాడుతూ మారుతున్న వాతావరణ అనుకూల, అననుకూల పరిస్థితులకు తగ్గట్లుగా వ్యవసాయంలో చేపట్టాల్సిన పద్ధతులు, మెలకువలను కిసాన్ సమృద్ధి కేంద్రం ద్వారా రైతులకు తెలియచేస్తారని వివరించారు. భూసార పరీక్షలు, ఎరువుల వినియోగం, పంటల మార్పిడి తదితరుల వాటిలో రైతులకు అవగాహన కల్పించటంతో పాటు వ్యవసాయ పనిముట్లు, అధునాతన యంత్ర పరికరాలు అందుబాటులో ఉంచుతారని తెలిపారు.రైతాంగం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజశేఖర్ కోరారు. నూజివీడులో ఎంపిక చేసిన వివిధ కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమాలలో జిల్లా కార్యదర్శి శివరాజు వసుంధరదేవి, జిల్లా కోశాదికారి మాటూరి రవికాంత్, నూజివీడు అసెంబ్లీ కన్వీనర్ మాగంటి వాసు, రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యుడు షేక్ అలీషా, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు అంబటి మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి రెడ్డి మురళీమోహనరావు, కార్యదర్శి వరాతి బాలు, తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి వైసిపి విజయకేతనం ఎగరవేస్తుంది :ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్





నందిగామ జూలై 27 ప్రజాపాలన ప్రతినిధి: శ్రీకరం కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోలింగ్ బూత్ ఏ జెంట్ల సమావేశ కార్యక్రమంలో శాసనమండలి సభ్యు లు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొన్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూ త్ ఏజెంట్లు ఓటర్ల లిస్టులను అవపోసన పట్టాల న్నా రుఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో బూత్ ఏజెంట్లు విధిగా పాల్గొని, బాధ్యతతో జాబితాను పరిశీలించాలి .ఆయా పోలింగ్ బూత్ పరిధిలో డబుల్ ఎంట్రీ ఓట్లు, డెత్ ఓట్లు, ఊరు వదిలి బయటకు వెళ్లిపోయిన ఓట్ల జాబితాను సిద్ధం చేసి.. బూత్ లెవెల్ ఆఫీసర్లకు తెలి యజేయాలని చూచించారు18 సంవత్సరాలు దాటి న ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునేలా ఆయా పోలింగ్ బూత్ పరిధిలో పార్టీ పోలింగ్ బూత్ ఏజెం ట్లు చర్యలు చేపట్టాలన్నారుతెలుగుదేశం పార్టీ స భ్యులు ఓటర్ల జాబితాలో కుయుక్తులకు పాల్పడే అ వకాశం ఉంది.. కాబట్టి వైసిపి పోలింగ్ బూత్ ఏజెం ట్లు ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో జాగ్రత్తగా వ్యవ హరించాలన్నారు. వచ్చే ఎన్నికలలో వైసిపి గెలుపు తధ్యమని ఆయన జోష్యం పలికారు

## భార్య ఫిర్యాదు భర్తకు రెండు సంవత్సరాలు జైలు

గోకవరం , జూలై 27 ప్రజా పాలన: గృహహింస ఎస్సీ ఎస్టీ కేసు లో రెండు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు వెయ్యి రూపాయలు జరిమానా దీనికి సంబంధించిన ఎస్ఐ శివ నాగబాబు కథనం ప్రకారం మండల కేంద్రమైన గోకవరంలోని స్థానిక డ్రైవర్స్ కాలనీ కా చెందిన అన్నిక రాజ్యలక్ష్మి భర్త సత్తి శివరామకృష్ణ ఆమె తన భర్త పై 2018 వ సంవత్సరంలో ఫిర్యాదు చేయగా ఆ ఫిర్యాదు పై గోకవరం ఎస్సై గృహహింస, ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయగా అప్పటి డిఎస్పి హుస్సేన్ సత్తి నాటి శివరామకృష్ణ అరెస్టు చేసి తదుపరి ఎస్సీ ఎస్టీ కోర్టులో చార్జిషీట్ దాఖలా చేశారు. ఆ కేసు ఎస్సీ ఎస్టీ కోర్టులో వాయిప్రతివాదలు జరగగా ముద్దాయి సత్తి నటి శివరామకృష్ణ కు రెండు సంవత్సరాలు జైలు శిక్ష తో పాటు వెయ్యి రూపాయలు జరిమానా ను జడ్జి ఎం. నాగేశ్వరరావు శిక్ష వేశారన్నారు .ఈ కేసును కోర్టు పిపి జి వెంకటరత్నం బాబు వాదించగా, సకాలంలో సాక్షులను కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ త్రిమూర్తులు . కానిస్టేబుల్ నజీర్ సుభాని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ కేసును కోర్టులో డిఎస్పి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో సాక్షాలను ప్రవేశపెట్టారన్నారు. కోర్ట్ హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ లను డిఎస్పీ .సిఐ. ఎస్ఐ అభినందించారు.

## సహకార సంఘాల అభివృద్ధికి కేంద్రం కృషి




నూజివీడు, జూలై 27, ప్రజాపాలన ప్రతినిధి:దేశంలో సహకార సంఘాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నూజివీడు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గోగినేని శ్రీనివాస్ కుమార్ అప్పారావు అన్నారు. నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామంలో గురువారం శ్రీ కృష్ణ సాయి ఎంటర్ ప్రైజ్ వద్ద ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా వస్తువులు మరియు సేవలను పొందడంతో సామాన్యులకు ఎన్నో ప్రయోజనాలు అందుతాయని అన్నారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ 1,25,000 కిసాన్ సమృద్ధి కేంద్రాలను నేడు రాజస్థాన్ లో జాతికి అంకితం చేశారని అన్నారు. రైతులకు పిఎం కిసాన్ పథకం ద్వారా 14వ విడత 8 కోట్ల 50 లక్షలు రైతులకు 17500 కోట్లు ఇవ్వనున్నట్లు చెప్పారు. "స్పిక్" నానో యూరియా మరియు డిఏపి ద్రవ రూపంలో రైతులకు అందుబాటులో ఉంచినట్లు సేల్స్ ఎగ్జిక్యూటివ్ శ్రీ శ్రీకర్ లు తెలిపారు. లాభం ఎక్కువ ధర తక్కువ గా రైతన్నలకు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు, ఆర్ బి కే అగ్రికల్చర్ అసిస్టెంట్ జి. కృపారాణి, స్టోర్ కార్యదర్శి వి నాగభూషణం, వివిధ పార్టీల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## భారతీయ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప శాస్త్రజ్ఞు డు ఏపీజే అబ్దుల్ కలాం: ఎమ్మెల్సీ మొండితోక అరు ణ్ కుమార్



నందిగామ జూలై 27 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం లోని శ్రీకరం ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన వైయస్సా ర్ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారుఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దేశ రక్షణ రంగాన్ని అగ్రపథంలో నిలిపిన మహోన్నత వ్యక్తి ఏపీజే అబ్దుల్ కలాం అని కొనియా డా రు. శాస్త్రవేత్తగానే కాకుండా రాష్ట్రపతిగా దేశానికి ఆ యన అందించిన సేవలు ఎనలేనివన్నారు. భారతదే శపు అత్యున్నత పురస్కారాలైన భారతరత్న, పద్మ విభూషణ్, పద్మభూషణ్, 40 విశ్వవిద్యాలయాల నుంచి గౌరవ డాక్టరేట్ లతో పాటు ఎన్నో పురస్కా రా లు పొందారని తెలిపారు. దేశాన్ని ఒక వైజ్ఞానిక ప్రబల శక్తిగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశంగా మార్చటా నికి కలాం ఎంతో కృషి చేశారన్నారు ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొ న్నారు .

## కేడీసీసీ బ్యాంక్ నూతన పాలకవర్గ ప్రమాణస్వీ కా రంలో ప్రభుత్వవిప్, సామినేని ఉదయభాను



విజయవాడ జూలై 27 ప్రజాపాలన ప్రతినిధి తాడిగడ పలోని అన్నే వారి కల్యాణ మండపం నందు కృష్ణాజి ల్లా సహకార కేంద్ర బ్యాంక్ నూతన పాలకమండలి ప్ర వ మా ణ స్వీ కా ర మహోత్సవంలో పాల్గొని నూతన చై ర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన తాతినేని పద్మావ తికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్,జగ్గయ్యపేట ని యోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయ భాను పుష్పకుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలి యజేశారు

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి



మేడిపల్లి, జూలై27 (ప్రజాపాలన ప్రతినిధి):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కురుస్తున్నన భారీ వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి సూచించారు. గత నాలుగైదు రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో కార్పొరేటర్ హరి శంకర్ రెడ్డి డివిజన్లోని విహారికా కాలనీ, సాయి నగర్, క్రాంతి కాలనీలలో పర్యటించారు. డివిజన్లో ఎక్కడ వర్షం నీరు నిల్వకుండా మున్సిపల్ సిబ్బందితో మానవల్స్ ను ఓపెన్ చేసి వర్షం నీళ్లను తొలగిస్తున్నామని కార్పొరేటర్ తెలిపారు. అలాగే సాయినగర్ అనురాధ అపార్ట్మెంట్ దగ్గర రైన్ వాటర్ కోసం పైప్ లైన్ పనులు జరుగుతున్నాయని, ప్రస్తుతం ఏటువంటి ఇబ్బంది లేకుండా సాఫీగా వర్షం నీరు వెళ్తున్నాయని తెలిపారు. రాగల 24గం,, ల్లో భారీ వర్ష సూచన నేపథ్యంలో 25వ డివిజన్ కాలనీ వాసులు అందరు అప్రమత్తంగా ఉండాలని, 24గం,, నేను,మున్సిపల్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటామని కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి తెలియజేశారు.

## మండలం పరిధిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎంపీపీ మెండెం లలిత



మధిర రూరల్ జూలై 27 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో అన్ని గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్షాలతో ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మండల పరిషత్ అధ్యక్షరాలు మెండెం లలిత కోరారు. ఈరోజు మండలంలోని ఇల్లూరు బ్రిడ్జిని తహసీల్దార్ కృష్ణ ట్రైనీ ఐపీఎస్ అధికారి అవినాష్ కుమార్ తో కలిసి ఆమె పరిశీలించారు. వరద నీరు పొలాల్లోకి వెళ్లకుండా బ్రిడ్జికి అదనపు తూములు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి రాజేష్ కి సూచించారు. వాగులు, నదులు పొంగి ప్రవహిస్తున్న సమయంలో ప్రజలు బయటికి రావద్దని ఆమె కోరారు

## కుట్టు శిక్షణతో మహిళలకు ఆర్థిక స్వాతంత్రం



మధిర జూలై 27 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోశిక్షణ పొందుతున్న మహిళలకు యూనిఫామ్ అందజేసిన ఎంపీపీ.”మొండెం లలిత”నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ నాక్పర్యవేక్షణలో తెలంగాణ రాష్ట్ర భవన,ఇతర కార్మిక సంక్షేమ మండలి వారి సంయుక్త ఆధ్వర్యంలో మహాదేవపురం గ్రామంలో మూడు నెలల కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలకు యూనిఫామ్ అందజేసిన అనంతరం ఎంపీపీ మొండెం లలిత మాట్లాడుతూ గ్రామాలలో నిరుద్యోగ యువతీ, మహిళలు కుట్టు శిక్షణతో స్కిల్ డెవలప్మెంట్ ఏర్పడుతుందని, కుటుంబాలలో పేదరికం లేకుండా ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చు అన్నారు. మూడు నెలల శిక్షణ పూర్తి అయినా వారు బ్యాంకుల సహకారంతో ఆర్థిక సహాయం పొంది ప్రభుత్వ యూనిట్లు ఏర్పాటు చేసుకోవచ్చని త్వా ద్వారా ఉపాధి మెరుగుపడుతుందని మహిళలు ఆర్థిక స్వతంత్రం సాధిస్తారని అన్నారు. మారుమూల గ్రామాలలో నాక్ సేవలో విస్తరిస్తున్నాయని తెలిపారు. లేబర్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి జనవరి నుండి ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామన్నారు. ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు. లేబర్ కార్డు ప్రయోజనాలను వివరించారు. కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ ఆరు లక్షల 30000వేలు, సాధారణ మరణానికి లక్ష 30000వెలు, కుటుంబంలో ఆడపిల్లలకు కాన్ఫ గిఫ్టుగా 30 వేల రూపాయలు రెండు కాన్పులకు ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు మొండెం వెంకన్న పాల్గొన్నారు.

## ఇరుకుళ్ళ రాధాకృష్ణమూర్తి దశ దినకర్మకు హాజరై నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు మొండితోక సుధాకర్ రావు



మధిర జూలై 27 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆర్యవైశ్య ప్రముఖులు ఇరుకుళ్ళ రాధాకృష్ణమూర్తి దశ దిన ఖర్మలో బి ఆర్ ఎస్ నాయకులు లిమొండితోక సుధాకర్ రావు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక నాగరాణిలి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశా మొదలగు వారు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం



మధిర జూలై 27 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ప్రముఖ న్యాయవాది అందరికీ సుపరిచితులు ఆర్కే ఫౌండేషన్ ఫ్యామిలీ మెంబర్ గా ఎంతో సహాయం అందిస్తున్న ..శ్రీమతి అవ్వ విజయలక్ష్మి మురళీమోహన్ వివాహ దినోత్సవ సందర్భంగాఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో వృద్ధులకు మతిస్థిమితం కోల్పోయిన వారికి మహోన్నతమైన అన్నదానం నిర్వహించారు వారి కుటుంబ సభ్యులు.ఈ సందర్భంగా వివాహ దినోత్సవం జరుపుకుంటున్న లాయర్ అవ్వ విజయలక్ష్మి మురళీమోహన్ ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు డాక్టర్ దోర్నాల జ్యోతి రామకృష్ణ అభినందనలు తెలియజేస్తూ అన్నదానం నిర్వహించిన వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉప్పల్లో మహంకాళి బోనాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి సిఐ గోవిందరెడ్డి



మేడిపల్లి, జూలై 27 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్లో శ్రీమహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, సిఐ గోవిందరెడ్డి మహంకాళి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వహకులు మహంకాళి నర్సింహ, రాజు, లక్ష్మణ్ ,బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గడ్డం రవికుమార్, అరటికాయల భాస్కర్ ముదిరాజ్, వేముల సంతోష్ రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, పిల్లి నాగ రాజు, రంగు ప్రసాద్ గౌడ్, మస్కా సుధాకర్, అన్య వెంకటేష్, సత్యపాల్ రెడ్డి, వేముల వెంకట్ రెడ్డి, నాయాబు వెంకట్రావు, గోరిగే ఐలేష్ , ప్రభాకర్, మల్లేష్, స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మధిర మున్సిపాలిటీ లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ట్యాంక్ బండ్ కు అప్పుడే రిపేర్లా?:బెజవాడ రవి.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు






మధిర జూలై 27 ప్రజాపాలన ప్రతినిధి :మధిర మున్సిపాలిటీ పరిధిలో సుమారు 5.50 కోట్లతో మధిర పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించడం కోసం జిల్లా కలెక్టర్ సూచనలు సలహాలతో నిర్మించిన ట్యాంక్ బండ్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం తో అప్పుడే రిపేర్లకు రావడం చూస్తుంటే ఎంత నాసిరకంగా నిర్మాణం జరిగిందో అర్థమవుతుందని బెజవాడ రవి విమర్శించారుగతంలో ఎన్నడూ జరగనటువంటి అభివృద్ధి మా హయాంలోనే జరిగిందని అవకాశం వచ్చినప్పుడల్లా గొంతులు చించుకొనేవారికి అభివృద్ధి ముసుగులో అవినీతి, నిర్లక్ష్యం, నాసిరకం నిర్మాణాలు కనబడకపోవడం చూస్తుంటే ఈ అవినీతిలో వీరి పాత్ర ఏమిటో ఆలోచించాలని మధిర పట్టణ ప్రజలను బెజవాడ రవి కోరినారు. ట్యాంక్ బండ్ నిర్మాణం జరిగి ఒక్క సంవత్సరం కూడా గడవకముందే, ఇంకా భారీ వర్షాలు కురవకముందే, ఈ రహదారిలో భారీ వాహనాలు వెళ్లకముందే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన ట్యాంక్ బండ్ మీద వేసిన సిమెంట్ రోడ్డు పగుళ్ళు సంభావించాయని భవిష్యత్తులో ఇంకెన్ని సభవించునోనని ఆందోళన వ్యక్తం చేశారు.ఈవిషయంలో మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం,పాలకవర్గం లోని కొందరి స్వార్థం వలన “ఆనాడు రాజుల సొమ్ము రాళ్ల పాలయినట్లుగా ఈనాడు ప్రజలసొమ్ము కాంట్రాక్టర్ల పాలవుతుందని” అన్నారు.ఇక బ్యూటిఫికేషన్ పేరుతో ట్యాంక్ బండ్ పై ఏర్పటు చేసిన రకరకాల పూల మొక్కలు ప్రజలకు, సందర్శకులకు ఆహ్లాదన్ని పంచుతాయానుకుంటే మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వలన మొక్కల కంటే పిచ్చి మొక్కలు గడ్డి విపరీతంగా పెరిగి చూపారులకు, ఆహ్లాదం కంటే ఆవేదన ఎక్కువగా మిగులుస్తుందని అన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని మధిర ట్యాంక్ బండ్ లో జరిగిన నిర్మాణలోపాలపై సమగ్ర విచారణ జరిపించి దానికి బాధ్యులైన సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని లేకుంటే మధిర మున్సిపాలిటీలో 30 కోట్లతో చేపట్టబోయే పనులు ఇంకెంత నాసిరకంగా వుంటాయో అనే ఆందోళన అనుమానలను పట్టణ ప్రజలకు నివృత్తి చేయాలని కోరుచున్నాము

## దేశవ్యాప్తంగా కిసాన్ సమృద్ధి కేంద్రాలు ప్రారంభించిన ప్రధాని నరేంద్రమోడీ



మధిర జూలై 27 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో రాజస్థాన్ లో ప్రధాని నరేంద్రమోడీ రైతులకు, కిసాన్ సమృద్ధి కేంద్రాలు, కిసాన్ సమ్మాన్ నిది డబ్బులు, బ్యాంక్ ఖాతాలో వేసి,సల్ఫర్ కోటింగ్ కల్గిన యూరియా, తో పాటు, మెడికల్ కాలేజ్ లను వర్చువల్ గా ప్రారంభించిన సందర్బంగా, మధిరలో ధరణి మెన్యూర్స్ జనరల్ మర్చేంట్స్, లికటకం రాంబాబులి ఎరువులషాప్ నందు ఏర్పాటు చేసిన టీవీస్క్రీన్ నుండి మోడీ లైవ్ పోగ్రామ్, రైతులతో కలసి విక్షించటం జరిగింది,ఈ సందర్బంగా బీజేపీ నాయకులు మాట్లాడుతు దేశవ్యాప్తంగా రైతులకు ఎరువులను సబ్సిడీ ద్వారా తక్కువ ధరలకే అందిస్తూ, పంట పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి 6000 రూపాయలు అందిస్తూ, ప్రతి రైతుకు దాదాపుగా 24000/?పైగా అందిస్తున్న ప్రధాని మోడీ గార్కి ధన్యవాదములు తెల్పుతూ, రాబోవు రోజుల్లాలో బీజేపీ పార్టీ కి మోడీ రైతులందరు మద్దతుగా నిలవాలని కోరుతున్నాం అని బీజేపీ నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు,ఈ కార్యక్రమం అసెంబ్లీ కన్వీనర్, లిఏలూరి నాగేశ్వరరావులి దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి, లిపెరుమాళ్ళపల్లి విజయరాజులి జిల్లా కార్యదర్శి, లిచిలువేరు సాంబశివరావులి జిల్లా అధికారప్రతినిధి, లిరామిశెట్టి నాగేశ్వరరావులి, పట్టణ, మండల్ అధ్యక్షులు, లిపాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డిలి,జిల్లా కార్యవర్గ సభ్యులు, లికుంచం కృష్ణారావు, కొనా నరసింహారావులి , రైతులు మరియు షాప్ సిబ్బంది పాల్గొన్నారు,

## ఆళ్ళ పాడు గ్రామంలో అకాల వర్షానికి కూలిపోయిన ఇల్లు



బోనకల్, జులై 27 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి ఆళ్లపాడు గ్రామానికి చెందిన తాళ్లూరి నారాయణ పెంకుటిల్లు కూలింది. బయట ఉన్న రేకులు కింద నిద్రిస్తున్న సమయంలో కుప్పకూలి పోయాయి. భారీ ప్రమాదం తప్పి ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డారు. నిరుపేద కుటుంబం కావున ఉండటానికి ఇల్లు లేదు.గ్రామంలో చిన్న హొటల్ నిర్వహించు కుంటు జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే పక్క గృహం మంజూరి చేసి ఆర్థిక సహాయం చేయాలని సర్పంచ్ మర్రి తిరుపతిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరుపేద కుటుంబానికి దాతలు ఆర్థిక సహాయం చేయాలని కోరారు.

## తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే బయటికి రావాలి: సర్పంచ్ శ్రీధర్ రెడ్డి



ప్రజా పాలన ప్రతినిధి కొందుర్గు: తెలంగాణ రాష్ట్రంలో రెండు రోజుల పాటు అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలియజేశారు. భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ,జాగ్రతగా ఉండగలరు.ప్రజలు అవసరమైతే తప్ప గృహాల నుంచి బయటకి రావద్దు. శిథిలావస్థలో ఉన్న గృహాల్లో ఎవరు ఉండకండి. గృహాలు కూలి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. శిథిలావస్థలో ఉన్న గోడల ప్రక్కన ఎవరు నిల్చోవద్దు.విద్యుత్ స్తంభాలను, కరెంట్ తీగలను ఎవరు తాకవద్దు. వర్షాలకు షాక్ కొట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. చెరువులు, నీటి కుంటలు, కాలువల వైపు ఎవరూ వెళ్ళకూడదు. చేపలు పట్టడానికి, ఈతకు ఎవరు వెళ్ళకండి. ప్రమాదాలు జరగవచ్చు.రహదారుల్లో వర్షపు నీరు నిలిచి ఉండటం తో పాటు రోడ్లు బురుద మయంగ మారాయి. వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు జరగవచ్చు. అత్యసరమైతే తప్ప బయటకి వెళ్ళక పోవడమే మంచిది. పొలాలకు వెళ్లే వారు తగు జాగ్రత్తలు పాటించండి. వర్షాలకు సంబంధించిన, ఏదైనా ప్రమాదాలకు సంభందించిన సమాచార మైన వెంటనే సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి కి సమచారం తెలియజేయ గలరు.

## బీసీ బందు కింద అర్హులైె వారికి ప్రభుత్వం పది లక్షలు మంజూరు చేయాలి

### నియోజకవర్గం అసెంబ్లీ ఉపాధ్యక్షుడు :కర్రే శ్రీశైలం



ప్రజా పాలన ప్రతినిధి షాబాద్: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు లక్ష రూపాయలు లోన్ ప్రకటించారు అది కూడా 15 కులాలకు మాత్రమే ఈ విషయమై బహుజన్ సమాజ్ పార్టీ బుధవారం నాడు బీసీలో అన్ని కులాల్లోని అర్హులైన వారికి 10 లక్షలు ఇవ్వాలని షాబాద్ మండల్ ఎంపీడీవో అనురాధకి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కర్రి శ్రీశైలం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీల పైన కపట ప్రేమ నటిస్తుందని బీసీలను కేవలం ఓటు యంత్రాలుగా మాత్రమే పరిగణిస్తున్నారని ఇది సరైన పరిణామం కాదని ఆయన ఎద్దేవా చేశారు ఆ లక్ష రూపాయలు కూడా బిఆర్ఎస్ కార్యకర్తలకు వారి సన్నిహితులకు మాత్రమే ఇస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం తన తీరును మార్చుకోవాలని ఓటు బ్యాంకులో 70 శాతం ఉన్న బీసీలను చిన్న చూపు చూడడం సమంజసం కాదన్నారు ఇటీవల కాలంలో బిజినెస్ లు పెట్టాలంటే లక్షల్లో ఖర్చు అవుతుంది ప్రభుత్వం ఇచ్చే లక్ష రూపాయలు ఏం చేసుకోవాలని అన్నారు బీసీలపై పెద్ద మనసుతో అర్హులైన ప్రతివారికి పది లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కర్రే శ్రీశైలం అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లె వెంకటేష్ మున్నూరు శ్రీనివాస్ రఘు రాజు శేఖర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం



మంచిర్యాల టౌన్,జూలై 26, ప్రజాపాలన: మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డు వికాస్ నగర్ లో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని బుధవారం డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీలో ప్రతి గడప గడపకు వెళుతూ సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం ప్రయత్నిస్తామని చెప్పారు.కొక్కిరాల రఘుపతిరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు చేస్తున్న సేవ కార్యక్రమాలను వివరించి చెప్పారు.కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని వివరిస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తూన్న అవినీతిని ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరుకుళ్ళ రాధాకృష్ణమూర్తి దశ దినకర్మకు హాజరై నివాళులర్పించిన మల్లునందిని విక్రమార్క



మధిర రూరల్ జూలై 27 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖఆర్యవైశ్య ఇరుకుళ్ళ రాధాకృష్ణమూర్తిలి దశ దిన ఖర్మలో మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ లిమల్లు నందిని విక్రమార్కలి పాల్గొని నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు లిరంగా హనుమంతరావులి కౌన్సిలర్ లికోన ధని కుమార్లి మధిర మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు లిదారా బాలరాజులి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్లి సైదల్లిపురం సర్పంచ్ లిపులి బండ్ల చిట్టిబాబులి మండల బీసీ సెల్ అధ్యక్షుడు లిచిలువేరు బుచ్చి రామయ్యలి కిసాన్ సెల్ అధ్యక్షుడు లిదుంప వెంకటేశ్వర రెడ్డిలి కాంగ్రెస్ నాయకులు లినిడమనూరి వంశీకృష్ణ, టీవీ రెడ్డి, బిట్రా ఉద్దండయ్య, షేక్ బాజీ, నాగబోయిన రామారావు, మోదుగు బాబు, ఆదిమూలం శ్రీనివాసరావులి మొదలగు వారు పాల్గొని నివాళులు అర్పించారు..

## మాస్ మీల్స్ తో

# ఎంటర్టైనింగ్ గా "భోళా శంకర్" ట్రైలర్.!




మన టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి హీరోగా మిల్కీ బ్యూటీ తమన్నా హీరోయిన్ గా దర్శకుడు మెహర్ రమేష్ తెరకెక్కిస్తున్న మాస్ ఎంటర్టైనర్ చిత్రం "భోళా శంకర్" కోసం మెగా ఫ్యాన్స్ మంచి ఆసక్తిగా అయితే ఎదురు చూస్తున్నారు. ఇక ఈ అవైటెడ్ చిత్రం నుంచి లేటెస్ట్ గా మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ చేతులు మీదగా ట్రైలర్ కట్ ని రిలీజ్ చేశారు.మరి ఈ ట్రైలర్ అయితే అదిరే లెవెల్లో ప్రామిసింగ్ గా ఉందని చెప్పాలి. సినిమాలో మెహర్ తమ మార్క్ ఎక్స్ పీరియర్స్ ని చూపించినట్టుగా అనిపిస్తుంది. ఇక ఈ ట్రైలర్ అయితే అవుట్ అండ్ అవుట్ కంప్లీట్ మాస్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఉంటుంది అని అర్ధం అయిపోయింది. మెగాస్టార్ తనదైన స్వాగ్ అండ్ సాలిడ్ యాక్షన్ తో అయితే అదరగొట్టగా వీటితో పాటుగా మంచి కామెడీ కూడా కనిపిస్తుంది. అలాగే సాంగ్ విజువల్స్, ఎమోషన్స్ సహా తమన్నా, కీర్తి సురేష్ లపై కూడా మంచి సీక్వెన్స్ లు చూపించారు. ఓవరాల్ గా అయితే ఓ మెగా ఎంటర్టైనర్ తో మెగాస్టార్ మరోసారి రాబోతున్నారు అని చెప్పాలి. ఇక ఈ ట్రైలర్ లో మహతి సాగర్ స్కోర్ బాగుంది. ఇక ఫైనల్ బిట్ లో చిరు పవర్ స్టార్ ని ఇమిటేట్ చెయ్యడం స్పెషల్ అట్రాక్షన్ అని చెప్పొచ్చు. మరి ఈ ఆగస్ట్ 11న అయితే ఈ భోళా శంకరుడు తాండవం ఎలా ఉంటుందో చూడాల్సిందే.

# టిల్లు స్క్వేర్" ఫస్ట్ సింగిల్ కి సూపర్ రెస్పాన్స్!




టాలీవుడ్ యంగ్ హీరో సిద్దు జొన్నలగడ్డ ప్రధాన పాత్రలో, మల్లిక్ రామ్ దర్శకత్వం లో తెరకెక్కుతున్న కామెడీ ఎంటర్టైనర్ టిల్లు స్క్వేర్. ఈ చిత్రం లో బబ్లీ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తుంది. సితార ఎంటర్ టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాల పై నాగ వంశీ, సాయి సౌజన్య లు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా కి రామ్ మిరియాల, శ్రీ చరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం నుండి ఫస్ట్ సింగిల్ టికెట్ ఏ కొనకుండా పాటను మేకర్స్ నిన్న రిలీజ్ చేశారు. ఈ పాటకి సూపర్ రెస్పాన్స్ వస్తోంది. ఇప్పటి వరకూ 3 మిలియన్స్ కి పైగా వ్యూస్ ను సొంతం చేసుకుంది. త్వరలో థియేటర్ల లో గ్రాండ్ గా రిలీజ్ కానున్న ఈ సినిమా పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.

## వాళ్ల ఆన్ స్క్రీన్ రొమాన్స్ కోసం

# వీళ్లు ఈగర్ గా వెయిటింగ్..!



హీరో హీరోయిన్ కాంబినేషన్ లో హిట్ పడినా.. ఆ ఇద్దరి కెమిస్ట్రీ బాగా వర్క్ అవుట్ అయినా ఆడియన్స్ కి ఆ జోడీ మీద స్పెషల్ ఫోకస్ ఉంటుంది. ప్రస్తుతం అలాంటి జోడీ ఎవరు అంటే విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న అని తెలిసిందే. గీత గోవిందంతో ఇద్దరు సూపర్ హిట్ కొట్టగా ఆ సినిమాతో ఇద్దరికి స్టార్ డం వచ్చింది. ఆ సినిమా టైం లోనే క్లోజ్ అయిన వారిద్దరు డియర్ కామ్రేడ్ తో మరోసారి జత కట్టే సరికి ఇంకాస్త క్లోజ్ అయ్యారు. విజయ్ దేవరకొండ రష్మిక ల డియర్ కామ్రేడ్ కమర్షియల్ గా వర్క్ అవుట్ కాలేదు కానీ వీళ్ల రిలేషన్ షిప్ ని స్ట్రాంగ్ చేసిందని తెలుస్తుంది. విజయ్ రష్మిక ఇద్దరి మధ్య ఏదో సంథింగ్ సంథింగ్ జరుగుతుందని అందరు చెప్పుకుంటున్నారు. ఇద్దరు కలిసి సీక్రెట్ గా హాలిడే ట్రిప్ కి వెళ్లడం.. కలిసి తిరగడం అన్నీ తెలుస్తున్నా ఇద్దరు కూడా తమ మధ్య ఎలాంటి రిలేషన్ లేదన్నట్టుగానే ప్రవర్తిస్తుంటారు. అంతేకాదు విజయ్ తమ్ముడు ఆనంద్ దేవరకొండ సినిమాలకు రష్మిక డైరెక్ట్ గా సపోర్ట్ చేస్తూ వస్తుంది. అయితే వీరిద్దరి ఆఫ్ స్క్రీన్ రిలేషన్ షిప్ ఏదైనా మళ్లీ వీరిద్దరిని కలిసి ఆన్ స్క్రీన్ పై చూడాలని రౌడీ ఫ్యాన్స్ కోరుతున్నారు.విజయ్ తో గీత గోవిందం, డియర్ కామ్రేడ్ రెండు సినిమాలు చేసిన రష్మిక ఆ తర్వాత మళ్లీ జత కట్టలేదు. విజయ్ రష్మికలను కలిసి మళ్లీ తెర మీద చూడాలని ఫ్యాన్స్ తెగ ఆరాటపడు తున్నారు. అయితే రష్మికతో మళ్లీ నటించడం జరిగితే అది ఇద్దరి కెరీర్ కి మరో బెస్ట్ హిట్ ఇచ్చే కథ అయితేనే చేయాలని అనుకుంటు న్నారట. విజయ్ చెబితే తన సినిమాలో రష్మిక చేస్తానంటుంది కానీ ఇద్దరి జోడీకి కొంత క్రేజ్ ఉంది కాబట్టి దానికి తగినట్టుగా కథ కోసం ఎదురుచూస్తున్నారట. ప్రస్తుతం విజయ్ ఖుషి చేస్తున్నాడు. ఆ సినిమా తర్వాత పరశురాం తో సినిమా సెట్స్ మీద ఉంది. ఆ సినిమాలో ఆల్రెడీ మృణాల్ తో రొమాన్స్ చేస్తున్నాడు. ఇక మరోవక్క గౌతం తిన్ననూరి సినిమాలో శ్రీ లీల హీరోయిన్ గా ఓకే అయ్యింది. ఈ రెండు సినిమాల తర్వాత విజయ్ చేసే సినిమాకు ఏమైనా రష్మిక పనిచేసే అవకాశం ఉంది. మరి ఆ సినిమా ఎవరి డైరెక్షన్ లో వస్తుంది. విజయ్ రష్మిక ఈసారి ఎలాంటి కథతో వస్తారన్నది చూడాలి.

# టాలీవుడ్ కి మరో తెలుగమ్మాయి ప్రణవి!



యూ ట్యూబర్ వైష్ణవి 'బేబి' సక్సెస్ తో మరోసారి తెలుగమ్మాయిల అంశం నెట్టింట చర్చకొస్తుంది. సినిమా సక్సెస్ లో భాగంగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తెలుగు అమ్మాయిలు టాలీవుడ్ కి రావాలి..మేమున్నాం ..సహకరిస్తాం అంటూ భరోసా కల్పిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారిన సంగతి తెలిసిందే. ఇలా ఓ స్టార్ హీరో తెలుగు అమ్మాయిల్ని ఉద్దేశించి మాట్లాడటం అన్నది చరిత్రలో ఇదే తొలిసారి. టాలీవుడ్ లో చాలా మంది స్టార్ హీరోలున్నారు. కానీ వాళ్లెవ్వరు తెలుగు అమ్మాయిల్ని ప్రోత్సహిస్తూ ఇలా మాట్లాడింది ఎక్కడా లేదు. తెలుగు నటుల్ని ఎంకరేజ్ చేసింది కూడా లేదు. అలాంటి తరుణంలో బన్నీ వ్యాఖ్యలు తెలుగు అమ్మాయిల్లో కొండంత అండగా నిలిచాయి. పరిశ్రమకి రావాలి అన్న ఓ ఉత్సాహాన్ని కల్పించాయి. మరి మన దర్శక-నిర్మాతలు-హీరోలు తెలుగు అమ్మాయిలకు ఎలాంటి అవకాశాలు కల్పిస్తారో వేచి చూడాలి. తాజాగా బ్రహ్మాజీ తనయుడు సంజయ్ రావు నటిస్తోన్న 'స్లమ్ డాగ్ హస్బెండ్' సినిమాతో మరో తెలుగమ్మాయి ప్రణవి మానుకోండ హీరోయిన్ గా పరిచయమవుతోంది. ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా తన డెబ్యూని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ' తెలుగమ్మాయిని కావడమే నాకున్న బలం. తెలుగుదనం ఉట్టిపడేలా తెరపై కనిపించాలన్నా.. ఆ పాత్రలకు తగ్గట్టు నటనలో సహజత్వం కనిపించాలన్నా అది మనకు మాత్రమే సాధ్యం. చిన్ననాటి నుంచి సినిమాలంటే ఇష్టం. అనుష్క నటించిన 'అరుంధతి' లో డైలాగులు అద్దం ముందు నుంచుని ప్రాక్టీస్ చేసే దాన్ని. నటన అంటే అమ్మకి కూడా చాలా ఇష్టం. వాళ్ల ప్రోత్సాహం వల్లే ఇక్కడి వరకూ రాగలిగాను. అంతకు మించి! చిన్న నాటి నుంచి ఆడిషన్స్ ఇవ్వడం మొదలు పెట్టాను. 'రోటీన్ లవ్ స్టోరీ'..'ఉయ్యాల జంపాల' తో గుర్తింపు వచ్చింది. చైల్డ్ ఆర్టిస్ట్‌గా మంచి ఆఫర్లు వచ్చాయి. సీరియల్స్‌లోనూ లీడ్‌గా చేశాను. కానీ నాకు సినిమాలంటే ఇష్టం. అందుకే ఇటు వైపు వచ్చాను. కళ్యాణ్ రామ్ గారి 'అమిగోస్'లోనూ నటించాను. నేను చేసిన రీల్స్ ద్వారా అవకాశాలు వచ్చాయి. ఈ సినిమాలో సినిమాలో మౌనిక అనే యువతి పాత్రలో నటించా. తన పెళ్లి ఎలా జరిగింది. తన భర్త కథేమిటి? అన్నది తెరపైనే చూడాలంటోంది. ఎంతగా నవ్విస్తుందో? అదే స్థాయిలో భావోద్వేగాల్ని పంచే కథ ఇది' అని అంది.

# సూపర్ స్టార్ సినిమాలో నాని.. లక్కీ ఛాన్స్




నేచురల్ స్టార్ నాని పరిచయం అవసరం లేని పేరు. ఎలాంటి బ్యాగ్రౌండ్ సపోర్ట్ లేకుండా ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టి, తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇటీవల దసరా మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ సినిమా రూ.100కోట్ల క్లబ్ లో కూడా చేరిపోయింది. కాగా, తాజాగా నాని మరో లక్కీ ఛాన్స్ దక్కింది. ఏకంగా సూపర్ స్టార్ రజినీకాంత్ సినిమా లో నటించే అవకాశం నాని దక్కించుకోవడం విశేషం. రజినీకాంత్ కొత్త చిత్రంలో మన తెలుగు హీరో నాని ప్రత్యేక పాత్రలో కనించబోతున్నారు. ఈ మేరకు మాటలు జరిగి ఎగ్రిమెంట్ అయ్యిందని సమాచారం. అది గెస్ట్ రోల్ కాదని సినిమా కథను మలుపు తిప్పే పాత్ర అనే ప్రచారం మొదలైంది. ఇటీవల సూర్య జై భీమ్ మూవీ ఎంత హిట్ అయ్యిందో స్పెషల్ గా చెప్పక్కర్లేదు. ఆ డైరెక్టర్ టీజే జ్ఞానవేల్‌తో రజనీకాంత్ సినిమా చేయబోతున్నాడు. లైకా ప్రొడక్షన్స్ సంస్థ ఈ సినిమాను నిర్మించనుంది. ఈ మూవీలో ఓ స్పెషల్ రోల్ కోసం నాని కంటాక్ట్ చేయగా, ఆయన చేయడానికి ఒకే చెప్పినట్లు తెలుస్తోంది. ఈ మూవీకి అనిరుధ్ సంగీతం అందించనున్నారు. ఇక, 2024లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. కాగా, నాని గతంలో రజినీకాంత్ తో కలిసి పనిచేయడం తన డ్రీమ్ అంటూ చెప్పడం విశేషం. ఇప్పుడు ఆయన డ్రీమ్ రియల్ కాబోతోంది. ఈ వార్త నాని ఫ్యాన్స్ ని కూడా చాలా ఖుషీ చేస్తోంది. ఇదిలా ఉండగా, నాని ప్రస్తుతం తన 30వ సినిమా హాయ్ నాన్న షూటింగ్ లో బిజీగా ఉన్నాడు. వైరా ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి, విజయేందర్‌రెడ్డి తీగల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సీతారామం బ్యూటీ మృణాల్ ఈ మూవీలో హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా ద్వారా శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నా రు. ఇక, హే నాన్న తర్వాత ఆయన మరో సినిమా కి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అంటే సుందరానికీ మూవీకి దర్శకత్వం వహించిన వివేక్ ఆత్రేయత తో మూవీ చేయ నున్నా డు. ఇది కంప్లీట్ యాక్షన్ థ్రిల్లర్ కావడ విశేషం. త్వరలోనే ఈ మూవీ రెగ్యులర్ షూట్ ప్రారంభం కానుంది.

# నాని "హాయ్ నాన్న" నుండి లేటెస్ట్ అప్డేట్



నేచురల్ స్టార్ నాని మరియు మృణాల్ ఠాకూర్ కొత్త దర్శకుడు శౌర్యువ్ దర్శకత్వం వహిస్తున్న హాయ్ నాన్న అనే ఎమోషనల్ డ్రామా చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 21, 2023న అన్ని ప్రధాన భారతీయ భాషల్లో విడుదల కానుంది. ఇటీవల విడుదలైన టైటిల్ గ్లింప్స్ వీడియో సినీ అభిమానుల నుండి మంచి రెస్పాన్స్ పొందింది. లేటెస్ట్ అప్డేట్ ఏమిటంటే, మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం కొనసాగుతున్న షెడ్యూల్‌లో తన పాత్ర కి సంబందించిన చిత్రీకరణను పూర్తి చేసింది. త్వరలో తదుపరి షెడ్యూల్‌లో చేరనుంది. ఈ సినిమాలో ఆమె యష్నా అనే క్యారెక్టర్‌ని పోషిస్తోంది. వైరా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి (సివిఎం), డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, మూర్తి కెఎస్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో బేబీ కియారా ఖన్నా కూడా కీలక పాత్ర పోషిస్తోంది. ఈ చిత్రానికి హృదయం, ఖుషీ ఫేమ్ హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989